

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
08 పేజీలు | శుక్రవారం 27 అక్టోబర్ 2023 | www.navatelangana.com



జక్కలొద్దిలో 'రాజకీయం'

బలవంతంగా గుడిసెలవాసులను బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్న వైనం, సీపీఐ(ఎం) నాయకుల అరెస్ట్

ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు : సీపీఐ(ఎం)

వివరాలు మెయిన్‌లో..



నేడు సీఎం కేసీఆర్ రాక

త్రినగరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

వివరాలు 2 లో...

'తూర్పు'లో హోరాహోరీ పోటీ

- మళ్లీ పాత అభ్యర్థులే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో మళ్లీ పాత అభ్యర్థులే రంగంలోకి దిగనున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పేరును బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొండా సురేఖ పేరు దాదాపు ఖరారయినట్టేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో మూడుసార్లు శాయంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేఖ ఒకసారి పరకాలలో, మరోమారు వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గత ఎన్నికల్లో పరకాలలో పోటీ చేసి ఓడిపోయిన కొండా సురేఖ వచ్చే ఎన్నికల్లో మళ్లీ వరంగల్ తూర్పు నుండి పోటీ చేయనున్నారు. వరంగల్ తూర్పు బిజెపి అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు పేరు ఖరారైంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ ప్రదీప్‌రావు బిజెపిలో చేరి పార్టీ టికెట్ దక్కించుకున్నారు. ఇక్కడ జరిగే త్రిముఖ పోటీ రసవత్తరంగా మారనుంది. బీఆర్ఎస్‌లో అసంతృప్తి, అసమ్మతి రాగాలుండడం విపక్షాలకు కలిసొచ్చే అవకాశంగా మారనుంది. 15 సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 8 సార్లు, టిడిపి 3 సార్లు, టిఆర్ఎస్ 2 సార్లు, ఇండిపెండెంట్లు రెండుసార్లు విజయం సాధించారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికల్లో ముగ్గురు పాత అభ్యర్థులే కాగా, పోటీ రసవత్తరంగా జరుగనుంది. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుల పేర్లు ఖరారయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కొండా సురేఖ పేరు ఖరారయినట్టేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మిగతా 2లో...



ముచ్చటగా మూడోసారి అధికారంలోకి బీఆర్ఎస్

- 100 సీట్లు గెలువబోతున్నాం
- సంక్షేమ పథకాలు గెలిపిస్తాయి
- కేసీఆర్ సభ ఏర్పాట్ల పరిశీలన

వివరాలు 2 లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం అక్టోబర్ 27 2023 www.navatelangana.com

నేడు సీఎం రాక

త్రినగరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం కేసీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని భట్టుపల్లి వద్ద ఎన్నికల బహిరంగసభలో పాల్గొననున్న క్రమంలో శుక్రవారం త్రినగరాలు వరంగల్, హన్మకొండ, కాజీపేటలలో ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లోని భట్టుపల్లి, కడిపికొండ మార్గంలో ఎస్ఆర్ స్కూల్ సమీపంలో సిఎం కేసీఆర్ బహిరంగసభను నిర్వహిస్తున్నందునా కడిపికొండ ఫ్లైఓవర్‌పై రాకపోకలు అనుమతించమన్నారు. హైద్రాబాద్ నుండి వరంగల్, ఖమ్మం వచ్చే భారీ వాహనాలు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద గల ఓఆర్ఆర్ మీదుగా, ఎనుమాముల మార్కెట్, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్డు మీదుగా ఖమ్మం వెళ్లాలని పేర్కొన్నారు. ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు వెళ్లవలసిన భారీ వహనాలు నాయుడు పంప్ నుండి ఫోర్టు రోడ్డు, తెలంగాణ జంక్షన్, ఎనుమాముల మార్కెట్ నుండి ఓఆర్ఆర్ మీదుగా హైద్రాబాద్‌కు వెళ్లాల్సి వుంటుందని సూచించారు. మీటింగ్ జరిగే ప్రదేశం ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా వుండేందుకుగాను ట్రైసిటీ పరిధిలో భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయన్నారు.

పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా

ఝాన్సీరెడ్డి కోడలు యశస్వినీరెడ్డి..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఝాన్సీరెడ్డి చిన్న కోడలు యశస్వినీరెడ్డి పేరు ఖరారు కానున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఝాన్సీరెడ్డి గత నెల రోజులుగా పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఝాన్సీరెడ్డి పేరు ఖరారయ్యిందని ప్రచారం జరిగింది.



గత కొన్ని రోజులుగా ఝాన్సీరెడ్డికి మన దేశ పౌరసత్వం రాకపోవడం వల్ల ఉత్పన్నమైన సాంకేతిక సమస్యతో తన చిన్న కోడలు యశస్వినీరెడ్డిని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ మలి విడత జాబితాలో యశస్వినీ పేరు ఖరారు కానుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. పాలకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీరెడ్డి పేరు ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రచారంలోకి వచ్చింది. తాజాగా ఝాన్సీ స్థానంలో కోడలు యశస్వినీరెడ్డి రంగంలోకి దిగుతుండడంతో క్షేత్రస్థాయిలో ప్రచారమయ్యేలా చేయడానికి శ్రమించాల్సి వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తనకు పౌరసత్వం రావడంలో జరుగుతున్న జాప్యం వెనుక బిఆర్ఎస్ నేతలున్నట్లు ఝాన్సీ ఆరోపిస్తున్నారు. ఏదేమైనా కాంగ్రెస్ మలివిడత జాబితా ప్రకటిస్తే పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అధికారికంగా ఖరారయ్యే అవకాశముంది.

దివ్యాంగులకు ఇల్లు నిర్మించి ఇస్తా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

ప్రతి దివ్యాంగుడికి ఇల్లు నిర్మించి ఇస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన దివ్యాంగుల సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి కషి చేస్తామని అన్నారు. ప్రతి దివ్యాంగుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కషిచేస్తున్నారని, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎలాంటి శాతం లేకుండా పెన్షన్ ఇస్తున్న విషయాన్ని వారికి వివరించారు. తెలంగాణ రెడ్ కో చైర్మన్ వైసతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఎన్ని చెప్పినా నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు దేవ్ సింగ్, దివంగత మాజీ మంత్రి చందులాల్ తనయుడు ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



'తూర్పు'లో హోరాహోరీ పోటీ

మొదటి పేజీ తరువాయి.....

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికల్లో ముగ్గురు పాత అభ్యర్థులే కాగా, పోటీ రసవత్తరంగా జరుగనుంది. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుల పేర్లు ఖరారయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కొండా సురేఖ పేరు ఖరారయినట్టేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వీరు ముగ్గురు ఈ నియోజకవర్గంలో గతంలో పోటీ చేసిన నేతలే కావడం గమనార్హం. 1952 నుండి వరంగల్ నియోజకవర్గంగా వుంటూ వచ్చిన ఈ నియోజకవర్గం నియోజకవర్గాల పునర్విభజనలో 2009లో దీని స్థానంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంగా మారింది. ఈ నియోజకవర్గంలో 6 సార్లు బిసి నేతలే విజయం సాధించారు. ఈ నియోజకవర్గం నుండి విజయం సాధించిన ఎమ్మెల్యేలు టి. పురుషోత్తంరావు, బస్వరాజ్ సారయ్యలు మంత్రిపదవులను పొందారు. బిసి, ఎస్సీ, ముస్లిం మైనార్టీల ఓట్లు అధికంగా వున్న ఈ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో పోటీ హెూరాహెూరీగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బిఆర్ఎస్‌లో అసమ్మతి బెడద

బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి యధాతథంగా వుండడం ఆ పార్టీ వర్గాలను కలవరపరుస్తుంది. బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వ్యవహారశైలి వల్లనే కార్పొరేటర్లు అసంతృప్తిగా వుండడం గతంలో రెండుమార్లు సమావేశాలు నిర్వహించి మరీ ఎమ్మెల్యే వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం ఎమ్మెల్యేను మందలించినా ఆ మేరకు సరిచేసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. బిఆర్ఎస్‌లో అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా వుంది. సహజంగానే ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై వున్న వ్యతిరేకత నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లోనూ అసంతృప్తి వుండడం ఆ పార్టీని కలవరపరుస్తుంది.

'కొండా' గాలి వీచేనా..?

కొండా సురేఖ 2014లో టిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి నాటి మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి బస్వరాజ్ సారయ్యను ఓడించింది. 55 వేల భారీ మెజార్టీ సాధించిన విషయం విదితమే. అనంతరం మంత్రి పదవి ఆశించినా దక్కకపోవడంతో టిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరింది. 2018 ఎన్నికల్లో సురేఖ పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి ఓడిపోయింది. ఈ ఓటమి అనంతరం మళ్లీ తూర్పు నియోజకవర్గం నుండే పోటీ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండా సురేఖ పేరే ఖరారయ్యే అవకాశముంది.

'ఎర్రబెల్లి'కి పరీక్ష..

గతంలో ఈ నియోజకవర్గం నుండి పిఆర్‌పి అభ్యర్థిగా పోటీ చేసిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వచ్చే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. ఇప్పటికే బిజెపి ప్రదీప్ పేరును ఖరారు చేసింది. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ టికెట్‌నాశించి భంగపడ్డారు. దీంతో రెబల్‌గా నామినేషన్ దాఖలు చేసి నియోజకవర్గంలో ఇక విజయం తనదేనన్న ధీమాతో వుండగా, ఆయన అన్న ఎర్రబెల్లి దయాకర్‌రావును హైకమాండ్ ఆదేశించడంతో ఆకస్మికంగా పోటీ నుండి ప్రదీప్‌రావు తప్పుకున్నారు. అనంతరం టిఆర్ఎస్‌లో ప్రదీప్‌కు ఎలాంటి పదవులు దక్కలేదు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌లో వుంటే టికెట్ రాదని భావించి బిజెపిలో చేరారు. బిజెపి తొలి జాబితాలోనే ప్రదీప్‌రావు టికెట్ దక్కించుకున్న నియోజకవర్గంలో పెద్దగా క్యాడర్ లేకపోవడంతో ఆయన ఒంటరి పోరాటం చేయాల్సి వస్తుంది. 'తూర్పు'లో ముగ్గురు బలమైన నేతలు పోటీ చేస్తున్నా, బిజెపికి గట్టి క్యాడర్ లేకపోవడంతో ద్విముఖ పోటీనే జరిగే అవకాశముంది.

యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

నవంబర్ 5న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో యుద్ధభేరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, స్థానిక మండల అధ్యక్షుడు రేణికుంట్ల రాము , ప్రధాన కార్యదర్శి రామస్వామి, నాయకులు సదయ్య, ఓదెలు,రాజయ్య, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి అధికారంలోకి బీఆర్ఎస్

- 100 సీట్లు గెలువబోతున్నం
  సంక్షేమ పథకాలు గెలిపిస్తాయి
- కేసీఆర్ సభ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ వస్తుందని, ముఖ్య మంత్రి కేసిఆర్ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అభ్యర్థులను గెలిపిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం చిప్ విప్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్,వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు అరురి రమేష్ అన్నారు.కాజీపేట మండలం బట్టుపల్లిలో గ్రామ శివారులో నిర్వహించే ప్రజా దీవెన సభ ఏర్పాట్లను గురువారం వారు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసిఆర్ అనేక సభలు నిర్వహించి,10 ఏళ్ల లో అభివద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు. 80 వేల మందితో ప్రజా దీవెన సభను ఏర్పాటు చేస్తున్నారని ముచ్చటగా మూడోసారి కెసిఆర్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయన్నారు. పథకాల గురించి విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేవన్నారు. పెద్ద ఎత్తున సభ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి కార్యకర్తలు అందరూ ఉత్సాహభరితంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అభివద్ధి పథకాల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒక మోడల్ గా తయారైందన్నారు. దేశ ప్రజలు కేసిఆర్ ను కోరుకుంటున్నారని, గ్యారంటీ లేని వారంటీ లేని పథకాలతో



కాంగ్రెస్ పార్టీ మిగతా రాష్ట్రాల్లో అమలుపరిచే విషయంలో విఫలం అయిందన్నారు. అమలుకు సాధ్యం కాని పథకాలతో కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివద్ధి పథకాలను ప్రవేశపెట్టి మ్యానిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా చూసి వాటి అమలు చేస్తున్నామని,బిఆర్ఎస్ పార్టీ మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని 100 సీట్లకు పైగా గెలుస్తామని ధీమాను వ్యక్తం చేశారు.వరంగల్ నగర అభివద్ధి కోరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తుందన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని,ప్రజలు తమను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మేయర్ గుండు సుధా రాణి, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షురాలు లలిత యాదవ్,కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు,నాయకులు వనం రెడ్డి, పోలపల్లి రామ్మూర్తి,ప్రేమ్ సాగర్,సంపత్ రెడ్డి,కర్ర హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో అక్రమంగా మద్యం విలువ చేసి విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె మస్తాన్ తెలిపారు. గురువారం ఎస్సై షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల కేంద్రంలో సిబ్బందితో కలిసి తనకి నిర్వహిస్తున్న క్రమంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయిస్తూ ఒక మహిళ పట్టుబడడం జరిగిందన్నారు. మద్యం ను సీజ్ చేసి సదరు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యాన్ని నిర్వహించి ఉన్నాను మరియు విక్రయించినను చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

ఏఐటీయూఐసీ పోరాట ఫలితంగానే 11 వ వేజ్ బోర్డు

- ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు
  వాయిదా : బ్రాంచ్ కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి కార్మికుల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోని గుర్తింపు కార్మిక సంఘమైన టీబీజీకేఎస్ తాము సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడిపోతామ నే భయంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయించారని ఎఐటియుసి భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మొదటి నుండి కార్మికులకు అన్యాయమే చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ అండదండలతో కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి తమ బాధ్యతలను విస్మరించారని అన్నారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం టీబీజీకేఎస్‌లు కలిసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా కాలయాపన చేయటంతో ఏఐటియుసి కార్మిక సంఘం కార్మికుల పక్షాన నిలబడి ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని కోర్టును ఆశ్రయించటం జరిగిందన్నారు. ఈ క్రమంలో శాసనసభ ఎన్నికలు వచ్చాయని సాకుతో ముఖ్య మంత్రి కేసీఆర్ సాధారణ ఎన్నికల్లో తాము కోల్బెల్ట్ ప్రాంతంలో ఓడిపోతామని భయంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయించారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంబంధించిన నిధులను వాడుకుని 11వ ఏరియర్స్ చెల్లింపులో తీవ్ర జాప్యం చేసిందని ఏఐటీయూసీ కార్మిక సంఘం ఏరియర్స్ చెల్లించాలని లేనిపక్షంలో ఈ నెల 21న సింగరేణిలో నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించడంతో సింగరేణి యాజమాన్యం దిగివచ్చి విధి లేని పరిస్థితిలో పదకొండవ వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లించక తప్పలేదన్నారు ఏఐటియుసి నిత్యం కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్నామని రమేష్ అన్నారు



భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ ప్రత్యేకత ఫంక్షన్ హాల్ లను కార్మికుల శుభకార్యాలకు ఇచ్చే వీలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి సింగరేణి డివిజన్లో యాజమాన్యం ఖాళీగా ఉన్న క్వార్టర్లను బ్యారెక్షలను కార్మికులకు కేటాయించి సింగరేణి కార్మికులకు గహవసతి కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు టీబీజీకేఎస్ టిఆర్ఎస్ పార్టీలకు కార్మికులు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని గుర్తింపు సంఘం ఎన్నికలలో కార్మికుల పక్షాన పోరాడే ఏఐటీయూసీ ని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మాతంగి రామచందర్, ఎం విజేందర్, గంగ సరపు శ్రీనివాస్, పోచం పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం అక్టోబర్ 27 2023

సీజ్ చేసిన రూ 3,70,1750 నగదు విడుదల

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికలలో సీజ్ చేసిన రూ 37,01,750 నగదు గ్రీవెన్సు కమిటీ ద్వారా విడుదల చేసినట్లు జిల్లా ఎన్ని కల గ్రీవెన్స్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ బి.సంజీవరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా గ్రీవెన్స్ సెల్ ద్వారా 27 సీజ్ చేసిన కేసులకు రూ.44,75,800 నగదు సీల్ చేయగా 25కేసులకు సంబంధించిన రూ. 37,01,750లను విడుదల చేయడం జరిగిం దన్నారు. మరో రెండుకేసులు ఆధారాలు సమర్పించిన వెంటనే నగదు విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను తిరిగి అప్పగించాలంటే తగిన ఆధారాలను చూపించినచో, గ్రీవెన్సుకమిటీ ద్వారా కేసుల పరిష్కారం త్వరితగతిన జరుగుతుందన్నారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో సాధారణ పౌరుల నుండి ఫ్లయింగ్ స్క్వాడ్లు, పోలీసు పార్టీలు, ఎక్సైజ్ పార్టీల ద్వారా సీజ్ చేయబడిన నగదు, ఇతర వస్తువులు స్వాధీ న పర్చుకున్న నగదుకు సంబంధించిన రసీదులు, ఆధారాలు కచ్చితంగా అందిస్తే, సీజ్ చేసిన 24 గంటల్లోపు జిల్లా గ్రీవెన్స్ మానిటరింగ్ సెల్ ద్వారా అందించబడతాయన్నారు. సీజ్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు పార్టీలు తప్పని సరిగా రశీదు సంబంధి వ్యక్తికి ఇస్తూ. జిల్లా గ్రీవెన్స్ సెల్ చిరునామా, ఫోన్ నెంబరు ఇవ్వాలని తెలిపా రు. నగదుకు సంబంధించిన ఎలాంటి గ్రీవెన్స్ ఉన్నా 9100157370లో సంప్రదించాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నేతృత్వంలో ముగ్గురి కమిటి సభ్యులు గ్రీవెన్స్ మానిటరింగ్ కమిటీ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ యేడాది పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల విధ్యార్థులు మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు కషి చేయాలని ఎంఈవో చదువుల సత్యనారాయణరావు సూచించారు. మండలంలోని చౌటపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, సమ్మేటివ్1 పరీక్ష ఫలితాలను పరి శీలించారు. విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా విషయ బోధన తీరులను మార్పులు చేసుకోవాల్సిందిగా ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని అన్నారు.అనంతరం మండల విద్యావనరుల కేంద్రం లో ఎమ్మార్సి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

చెక్‌పోస్ట్ సిబ్బందికి వరంగల్ సీపీ షాక్

నవతెలంగాణ-కాశిబుగ్గ

హనుమాన్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో విధులు నిర్వహి స్తున్న సిబ్బందికి గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ షాక్ఇచ్చారు.పో లీస్‌స్టేషన్ సందర్శించేందుకు బయలుదేరిన పోలీస్‌కమిషనర్. అకస్మాత్తుగా ములుగు రోడ్డు సమీపం లోని హనుమాన్‌జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చేసిన చెక్‌పోస్ట్ వద్దకు కారులో చేరుకున్న పోలీస్ కమిషనర్ వాహన తనిఖీలు చేసిన వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్‌ను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్రస్థాయి లో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను తనిఖీలు చేయాలని సీపీ సిబ్బందికి సూచించారు.

రికార్డులను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ గురువారం ఆక స్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో హాజరు పట్టి, ఓపీ రిజిస్ట్రేషన్, మందుల నిలువ ఇతర రికార్డులను పరిశీలించారు. ఈ సంజీవని, ఈ ఔషధి, ఏ బి హెచ్‌ఎకార్డు ఇతర సేవల తెలిపారు. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా గర్భిణీలను ప్రోత్సహించాలని తెలిపారు. సమయపాలన పాటించాలని ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఆచార్య, వైద్య సిబ్బంది కిషన్, రంగన్న, ఏఎన్ఎం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన ఉండాలి

వరంగల్ తూర్పు ఎన్నికల రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన అవసరం అని వరంగల్ తూర్పు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో సెక్టార్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం 80 ఏళ్ళ పైబడిన వద్దులకు 12-డి ఫారం ద్వారా ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలని,ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఫారం-12 అందజేయాల్సి ఉంటుందని,స్థానిక నియోజక వర్గం లో నివసిస్తు విధులు నిర్వహిస్తు న్న ఉద్యోగులు డ్యూటీ సర్టిఫికేట్ ఫారం 12-ఏ అందజేయాలని, 80 ఏళ్ళు ఆపై వయసు ఉన్న వద్దులు ఫారం 12-డిఅందజేయాలని, సర్వీసు ఓటర్లు కుడా పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా సెక్టార్ అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న సందేశాలను మాస్టర్ ట్రైనీర్లు నివత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, తహశీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్స్ సందీప్ కుమార్, నాగేశ్వర్ రావు, ఎన్నికల డి.టి.మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులుగా రాణించడం గర్వకారణం

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



ప్రతిభావంతులైన క్రీడాకారులుగా రాణించడం జిల్లాకే గర్వకారణం అని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో జూడో పతక విజేతలను కలెక్టర్ మెడల్స్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 19 వరకు చెన్నైలో నిర్వహించిన సీబీఎస్ఈ సౌత్‌జోన్ జూడో టోర్నమెంటులో వరంగల్ ఖేలోఇండియా జూడో సెంటర్‌కి చెందిన క్రీడాకారులు బంగారు, రజిత, కాంస్య పతకం సాధించ డం ద్వారా క్రీడల పట్ల వారికున్న మక్కువ తేటతెల్లమవుతుందన్నారు. క్రీడాకారులు యశ్విత్‌రాజ్, 35 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా టి .జతిన్ 40 కేజీల విభాగంలో సిల్వర్‌మెడల్ అదేవిధంగా కే విగ్నేష్ 90 కేజీల విభాగంలో బ్రౌన్జ్ మెడల్ సాధించారని చెప్పారు. నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరగబోయే జాతీయస్థాయి సీబీఎస్ఈ జూడో టోర్నమెంట్ కి వీరు ఎంపికైనారని, జాతీయ స్థాయి క్రీడలలో ప్రతిభ చాటి మెడల్స్ సాధించాలని కలెక్టర్ ఆకాంక్షిస్తూ, వరంగల్ జిల్లా క్రీడారంగంలో వన్నెతెస్తున్న క్రీడాకా రులకు కోచ్‌లకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువజన క్రీడల అధికారి శ్రీమతి సత్యవాణి, జూడో అసోసి యేషన్ సెక్రెటరీ కైలాస్ యాదవ్, జూడో కోచ్ లింగ మూర్తి, డివైఎస్ఓజూడో కోచ్ కుమారస్వామి సంబంధిత క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కుటిల రాజకీయాలకు కాంగ్రెస్ నిదర్శనం



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తుంటే ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాసంక్షేమ పథకాలు ఆపాలని ప్రయత్నం చేస్తూ ఎలక్షన్ ఈసీకి ఫిర్యాదు చేయడం నీచ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ నిదర్శనంగా మారిందని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు.ఈసందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతామనే భయంతోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేయడం ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్, షేక్ మౌలానా,తక్కలపెల్లి రమేష్, గుగులోతు బాలు నాయక్, షేక్ మస్తాన్,వల్లెపు శ్రీనివాస్, కొరె సుధాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు వెన్ను పూర్ణ చందర్,ఒర్సు రవి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగదుకు తగిన ఆధారాలు దగ్గర ఉంచుకోవాలి : ఏసీపీ



నవతెలంగాణ-మట్టెవాడ

సార్వత్రిక ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు తమకు సంబంధించిన నగదుతో బయటికి వచ్చే నగదుకు సంబంధించిన పక్కా ఆధారాలు చూపించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసుల తనిఖీలు ఉంటాయని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ తెలియజేశారు. వరంగల్ డివిజన్ పరిధిలోని ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దొడ్డి దారిన వెళ్లే నగదు ప్రవాహాన్ని అడ్డుకోవడానికి వరంగల్ పోలీస్‌డివిజన్ పరిధిలోని మిల్స్ కాలనీ, ఇంతేజార్గంజ్, మట్టెవాడ, పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం తమ పనికాదని సామాన్య ప్రజలు తమకు సంబంధించిన నగదు తరలించేటప్పుడు తగిన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. 50వేల లోపు నగదు పై ఎటువంటి ఆధారాలు చూపెట్టాల్సిన అవసరం లేదని అంతకు మించి నగదు ఉంటే తప్పనిసరిగా ఆధారాలు సమర్పించాలని ఒకవేళ ఆధారాలు లేని నగదు ఉంటే దానిని పోలీసులు సీజ్ చేసి త్రిసభ్య కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆధారాలు లేకపోయినా ఒకటి రెండు రోజులలో సరి అయిన ఆధారాలు సమర్పిస్తే వారినగదును వెంటనే ఇవ్వడం జరుగుతుందని అక్రమ మార్గాన తరలించే డబ్బునుమాత్రం పోలీసులు స్వాధీనం చేసుకుంటారని ఎలక్షన్ నియమావళిని అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇంతేజార్గంజ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ కొమురెల్లి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుగొండ, గొల్లపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలు సీఐ హాతీరామ్, ఎస్సై షేక్ జానీపాషా, పోలీస్ సిబ్బందితో కలిసి రాబోయే జనరల్ ఎలక్షన్స్ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చంద్రుగొండ గ్రామంలో ఫుట్ మార్చ్ కవాతు కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజాస్వామ్యంలో పోలీసులు రక్షణ కల్పిస్తున్నట్లు సిఐ చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం
అక్టోబర్ 27 2023

మానవత్వాన్ని చాటుకున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం తనమానవత్వాన్ని మరోసారి చాటుకున్నాడు గు రువారం హంటర్ రోడ్డుపైన వెళుతున్నటువంటి టూవీలర్ వ్యక్తికి ఆటో ఢీకొనగా, చిన్నబాబుకు స్వల్ప గాయాలయ్యాయి. ఆ దారిలో వెళ్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గ వెంటనే స్పందించి కారుదిగి, రోడ్డుపై కిందపడిన బాబును పైకి లేపి, బాబు స్వల్పగాయాలు కాగా ఫస్ట్‌ఎయిడ్ చేయించిడ్రెస్సుకు అంటిన దుమ్మును దులిపి ఏడుస్తున్న బాబును ఓదా ర్చాడు. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తిని నిదానంగా వెళ్లాలని, జాగ్రత్తగా వెళ్ళండి అని సూచించారు. ఏడుస్తున్న బాబుకు చాక్లెట్లు ఇచ్చి, ధైర్యం చెప్పి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

రైతు వ్యతిరేక పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం రైతులను ఆదు కోవడానికి రైతుబంధు అమలు చేస్తుండగా, ఏఐసిసి ఇన్చార్జ్ మాణిక్ రావుఠాక్రే రైతుల ఖాతాల్లో నగదు జ మ ఆపాలని ఈసీకి లేఖ రాశారని, రైతు వ్యతిరేక పార్టీకి ప్రజలే ఓటుతో బుద్ధిచెప్పాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నా రు. మండలంలోని గోవిందాపూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 93లక్షల ఆహార భద్రతకార్డుదారులందరికీ రైతుబంధు తరహాలో బీమా పథకాన్ని సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రలో 29రాష్ట్రాలు అమలు చేయని పథకాలను తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తూ దిక్సూచిలా నిలుస్తుందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, ఎంపీపీ మెతుకు తిరు పతిరెడ్డి, గుర్రం అశోక్, గుర్రం రవీందర్, వంగాల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయపరిశీలన బృందాలు పారదర్శకంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝాతో కలసి అకౌంటింగ్ టీం, ఎస్ఎస్‌టి, వీఎస్‌టి, వీవీటీ టీం అధికారులకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు, ఎంసిఎంసి, ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, వీడియో సర్వేలెన్స్ టీం, వీడియోపరిశీలన టీం, అకౌంటింగ్ టీంలు ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలోని రెండు శాసనసభ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోదం, ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్‌టీం, వీఎస్టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, రోడ్‌షోలో అన్నింటినీ వీడియో సర్వేలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి, వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందజేయాలని, అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడోఅబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం పూర్తి వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులకు అందజేయాలన్నారు. ర్యాలీలు, సమావేశాల ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార ఖర్చుల అకౌంట్లు, రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. వివిధ వర్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎటువంటి పెండింగ్ ఉంచకుండ సత్వరమే పరిష్కరించాలన్నారు. స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను తిరిగి అప్పగించాలంటే తగిన ఆధారాలు చూపించాలని, గ్రీవెన్స్ కమిటీ త్వరితగతిన కేసుల పరిష్కారం చేస్తుంది అని అన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ విస్తృత తనిఖీలు నిర్వహించి రూ. 14 కేసులు నమోదు అవ్వగా .. నేటి వరకు 37 లక్షల 87 వేల 201నగదును సీజ్ చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.తనిఖీలలో జప్తుచేసిన నగ దు, మద్యం, ఇతర వస్తువులకు తగిన ఆధారాలు చూపించిన 10 కేసులకుగాను రూ.33,96,501 లు జిల్లా గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి విడుదల చేశామని. మిగతా కేసులకు తగిన ధృవీకరణ పత్రాలు చూయించిన వెంటనే విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సీపీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు విలువైన సేవలు అందించేలా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలోఎన్నికల నిర్వహణ కు అధికారులు అందరు సమన్వయము తో పని చేయాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, పిడి డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్, ఐటీ ఆఫీసర్ చక్రధర్, డిసిఓ జి.నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల లైన్ల నిర్వహణలో సమస్యలను పరిష్కరించాలి

సీఎండీ అన్నమనేని గోపాల్ రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సబ్‌స్టేషన్‌ల లైన్ల నిర్వహణలో నెలకొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం కార్పొరేట్ ఆఫీసు సీజీఎంలు, 16 జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, తహశీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ నిబద్ధతతో కష్టపడి పనిచేసి కంపెనీ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. సెక్షన్ల పరంగా ఓఅండ్‌ఎం స్టాఫ్‌కు అవగాహన కల్పించాలని కోరారు. సబ్‌స్టేషన్ల లైన్ల నిర్వహణ చేపట్టాలని, వాటిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. సర్వీసులను మ్యాపింగ్ చెయ్యాలన్నారు. ఈఆర్‌ఓ సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఫీడర్ల పరంగా నష్టాలను తగ్గించుకోవాలన్నారు. వ్యవసాయ సర్వీసులకు కెపాసిటర్ బ్యాంకులను పెట్టాలన్నారు. రెవెన్యూకలెక్షను 100శాతం తీసుకురావాలన్నారు. కొత్త సర్వీసుల మంజూరు వేగవంతం చెయ్యాలన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలన్నారు. వారితో మమేకమై వారి సమస్యలను తీర్చాలన్నారు. బిల్లింగ్ కాని సర్వీసులను గుర్తించి, బిల్లింగ్ అయ్యేటట్లు చూడాలన్నారు. వర్క్ ఆర్డర్లను వీలైనంత త్వరగా పూర్తి చెయ్యాలన్నారు. బ్రేక్‌డౌన్స్, అంతరాయాలు తగ్గించేందుకు కృషి చే యాలని, ఎనర్జీ ఆడిట్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పి.గణపతి, పి. సంధ్యారాణి, డైరెక్టర్ పి.మోహన్‌రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్(ఫైనాన్స్). తిరుపతిరెడ్డి , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్, సిజిఎంలు టి.సదర్ లాల్, బి.అశోక్ కుమార్, మధుసూదన్, మోహన్ రావు, అశోక్, సి.ప్రభాకర్, కిషన్, భీకంసింగ్, రవీంద్రనాథ్ జి.ఎంలు, 16 జిల్లాల ఎస్ఈలు, ఎస్ఏఓలు, తహసిల్దార్లు డిఈ(ఐటి) అనిల్‌కుమార్ లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత మెరుగైన సమాజం వైపు నడిపించాలి : దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ



ఆధ్యాత్మికత మెరుగైన సమాజంవైపు నడిపిం చాలని మతం ప్రేమపంచాలి తప్ప విద్వేషాలను పెంచ కూడదని ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హన్మకొండలోని అసుంతభవన్‌లో నిర్వహించిన దసరామిలన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మనిషిని ఆధ్యాత్మికత మెరుగైన సమాజంవైపు నడిపించాలని ఆకాంక్షించారు. మతమేదైనా మనిషిని మనిషిగాచూసే తీరును బోధించాలని తెలిపారు. మా తల్లిదండ్రుల నుంచి అన్నిమతాలను గౌరవించడం నేర్చుకున్నాను అని అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని మతాల పెద్దలతో కలిసి దసరా పండుగను జరుపుకోవడం జరుగుతోందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులనుంచి తెలంగాణ సమాజాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మతాల కోసం కొట్లాడుకునే సమాజం నుంచి మార్పురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని మతాలకు అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నారు వివరించారు.

అన్ని మతాలకు పండుగల సందర్భంగా కానుకలను సైతం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రవక్ఫ్ బోర్డు చైర్మన్ మౌలానా యూసుఫ్ జహది మజారి సాహెబ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్‌ఖాన్, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శనింగ్, భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు బండారు శేషగిరిరావు, గురుద్వారా ప్రబంధ కమిటీ అధ్యక్షుడు సర్దార్ మహేందర్ సింగ్, బాప్టిస్ట్ చర్చ్ ఫాదర్ సురేష్, తెలుగు ఉపాసకులు అష్ఫల్, ప్రముఖులు మునావర్ హుస్సేన్, నాయకులు నయిమొద్దీన్,ఖుద్దూస్,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఫ్రీగా హనుమకొండ కలెక్టరేట్



నవతెలంగాణ-సుబేదారి

ఇకనుంచి ప్లాస్టిక్ ఫ్రీహనుమకొండ (ఐడీఓసి) కలెక్టరేట్‌గా ఉండనుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రకటించారు. ప్రతి కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధించి స్టీల్ ఉపయోగించాలన్నారు. గురువారం గత కొన్ని రోజులుగా వాడుతున్న మీటింగ్ హాల్లో ఉపయోగించిన ప్లాస్టిక్ బాటిల్స్‌ని జీడబ్ల్యుఎంసీ, ఐటీసీ-వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారికి అనుసంధానం చేసి నిర్వహిస్తున్న పొడి వనరుల సేకరణ కేంద్రానికి అందచేయడం జరిగింది. ఇకపై ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌నివాడటం ఆపేసి స్టీల్‌ని ఉపయోగించాలని తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ర్ ఓ గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జగదీష్, సబీమ్ కాన్సల్టెంట్స్ సంపత్ కుమార్, ప్రవీణ్, ఐటీసీ-వావ్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

మోడ్రన్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆత్మకూరు మోడ్రన్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కేసులు త్వరగా పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని సీఐ రవిరాజుకు సూచించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌తోపాటు, కటాక్షపూర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సీపీఅంబర్ కిషోర్ ఝా పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐలతో కలిసి పరిశీలించివిద్యార్థులతో జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన ప్రశ్నలను అడిగిన సీపీ విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను సిపి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

'సీఎం అల్పాహారం' ప్రారంభం

నవతెలంగాణ-ఐనవోలు



సీఎం అల్పాహార కార్యక్రమం మొదటి దశలో రాంనగర్ ప్రాథమిక పాఠశాల ఎన్నికైంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో అల్పాహార పథకంను హెచ్ఎం బానోతు రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలోజు బ్రహ్మచారి, అంగన్వాడిశారద పాల్గొన్నారు.

cmyk

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్

శుక్రవారం | అక్టోబర్ 27, 2023

కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



బంగారు తెలంగాణ కు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం మానుకోట లో జరిగే గులాబీ దళపతి ప్రజా ఆశీర్వాద సభ కు మండల యువత అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని మండల బీఆర్ ఎస్ యువజన అధ్యక్షుడు తోనుపునోరి సాయి కష్ణ విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణను దేశం లో అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందని సాయి కష్ణ తెలిపారు. గురువారం నాడు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ శంకర్ నాయక్ గెలుపులో మండల యువత నడుం కట్టాలి అని అన్నారు. ఈకార్యక్రమం లో కేసముద్రం మండల యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ యాదవ్,స్టేట్ టీఆర్ఎస్వీ నాయకులు గొల్లపల్లి వీరాస్వామి,శతకోటి నరేష్ , కేసముద్రమ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ఇమ్రాన్, సి పాష, టీఆర్ఎస్వీ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

● కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన పెంపొ ందించుకోవాలనీ కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారీ కె.శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హల్ లో నామి నేషన్ దాఖలు ప్రక్రియ , స్కటినీ, ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపు విధి విధా నాలపై రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధి కారులు జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్య క్రమం నిర్వ హించారు. మాస్టర్ ట్రైనర్లు నామినేషన్ ప్రక్రియ స్కటినీ, ఉపసంహరణ మరియు గుర్తుల కేటా యింపులపై అది.కారులకు పవర్ పాయింట్ ప్రజె ంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామి నేషన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయా లన్నారు. నామి నేషన్ దాఖల సమ యంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకో వాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం నామి నేషన్ ఫారం అభ్యర్థులు సమర్పి ంచేలా చూ డాలన్నారు. నామినేషన్ల స్క్యాటీని రిట ర్నింగ్ అధికారి మాత్ర మే చేయాల్సిఉంటు ందన్నారు. ఈసమావేశంలో మహబూ బాబాద్, తొర్రూరు ఆర్వోలు ఎల్.అలివేలు, నరసి ంహా రావు, ఎలక్షన్ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూప రింటెండెంట్ పవన్, తది తరులు పాల్గొన్నారు

నేడు మానుకోటకు సీఎం కేసీఆర్ రాక: మంత్రి సత్యవతిరాథోడ్

● సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి
● సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ లో ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ను మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధిం చాలని తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ సాధించాలని మంత్రి సత్యవతి రాథోడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు శుక్రవారం మానుకోటకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న సంద ర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీ లించారు. మహబూబాబాద్ జిల్లలో ముఖ్యమంత్రి కేసీ ఆర్ ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో బహిరంగ సభ ప్రాంగణం, హెలిపాడ్ ఏర్పాట్లను రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, శాసన సభ్యులు బానోతు శంకర్ నాయక్, ఎంపీ మాలత్ కవిత, బీఆర్ ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి తో కలసి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. సాగు, తాగు, సంక్షేమ రంగాలను సమానంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసిఆర్ ది అన్నారు. పాత పథకాలను కొన సాగిస్తూనే కొత్తగా కీలక పథకాలను కేసిఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటి ంచారన్నారు. మహబూబాబాద్ జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశామన్నారు. ఇంకా అనేక అభివద్ధి పనులు కొనసాగింపులో ఉన్నా యని, వాటిని ముందుకు తీసుకెళ్లాలన్నారు . పదేళ్లకు ముందు మానుకోట ఇప్పటి మానుకోట వ్యత్యాసం ప్రజలు గమనించాలన్నారు. తండాలను గ్రామ పంచా యితీలుగా చేసి అభివద్ధి చేస్తున్న బాధ్యత కూడా తీసుకు న్నామన్నారు. 6 శాతం ఉన్న రిజ్వేషన్లను 10 శాతానికి పెంచాం పెంచుకున్నామని కేంద్రం సహ కరించ కపోయినా ముందుకు సాగుతున్నామని అన్నారు. పథకాల లబ్దిదారులంత బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. సీఎం కేసిఆర్ను మరోసారి ఆశీర్వదించి, శంకర్ నాయక్ ను మూడో సారి గెలిపి ంచాలని విజ్ఞప్తి చేశారు. మేము అభ్యర్థులను ప్రకటించి. ప్రజాక్షేత్రంలో ముందు ఉన్నాం కార్యకర్తలు అదేరకంగా ప్రచారంలో ముందు ఉండాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మాత్రం సీట్ల కోసం కొట్లాడు కుంటు న్నాయన్నారు. ప్రతిపక్షాలు సీట్లు పంచుకునేలోగా మేము స్వీట్లు పంచుకోడానికి సిద్ధంగా వున్నామన్నారు కెసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలను ప్రకటిస్తుండగా కాం గ్రెస్ అడ్డుకుంటుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రైతు లకు 3 గంటల కరెంటు కావాలన్న కాంగ్రెస్ కావాలో..24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. మానుకోట గడ్డ మీద గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. నేటి బిఆర్ఎస్ విజయ సంకల్ప సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈకా ర్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్, మహ బూబ్ పాషా, మర్రి రంగారావు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ్కుమార్ రెడ్డి ఫిర్యాదును రైతులు ఖండించాలి: ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఆపాలని పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ్కుమార్ రెడ్డి ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయడం అవేవికమైన చర్య అని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నట్లు డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక నవీన్ రావు గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి ఆయన మాట్లాడారు. నవంబర్ నెలలో రైతులకు పెట్టుబడి సాయం కింద అందించనున్న రైతుబంధు పంపిణీని ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలను రైతులు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ రైతులను కోరారు. 2018లో ప్రారంభమైన రైతు బంధు పథకం ప్రతి సంవత్సరం నవంబరు - జూన్ మాసంలో పంపిణీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే ఇది ఎన్నికల కోసం తెచ్చిన పథకం కాదని దీని ఆపరాదని ఆయన స్పష్టం చేశారు. 68 లక్షల మంది రైతులకు 73 వేల కోట్ల రూపాయలను పలు దుపాలుగా ఇప్పటికే తెలంగాణ సర్కార్ రైతుల ఖాతాల్లో జమ చేసిందని రెడ్యానాయక్ గుర్తు చేశారు. ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో ఉందన్నారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యాన్ని పండిస్తున్న ఘనత తెలంగాణ రైతులకు ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కషి ఫలితంగానే ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నా మన్నారు. అంతేగాక ఇవాళ రైతుబంధు వద్దంటున్నారు రేపు కరెంటు లేదంటారు, గహలక్ష్మి ఆపంటారు కాంగ్రెస్ నాయకులు తీరు వల్ల సామాన్య ప్రజలు సంక్షేమ పథకాలు అందకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 11 సార్ల అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఏమి లేవన్నారు. కావున తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపట్ల ఆలోచన చేయాలని రైతు నోటికాడి కూడును లాక్కుండే కుట్రను తిప్పికొట్టాలని రైతులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ కోరారు. ఈ సమావేశంలో బిఆ ర్ఎస్ జిల్లా నాయకులు తేజావత్ రవీందర్నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఆయుబ్ పాషా, వీరారం మాజీ సర్పంచ్ దూస్సా నరసయ్య, నాయకులు బి.కృష్ణ, తదితరులు ఉన్నారు.

మంత్రి కేటీఆర్ ను కలిసిన ముదిరాజ్ నేతలు

నవతెలంగాణ-మరిపెడ/తొర్రూర్



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రాష్ట్ర మంత్రివర్యులు ఐటి శాఖ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను గురువారం ప్రగతి భవనంలోని ముదిరాజ్ మహబూబాద్ జిల్లా నేతలు కలిశారు. ముదిరాజ్ మహాసభ అన్ని జిల్లాల అధ్యక్షులు మత్స్య శాఖ అధ్యక్షులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ ఈ సమావేశానికి హాజరైనారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముదిరాజ్ కులాలను అభివద్ధి పథంలో నడిపించుటకు మేము ముందుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు బి ఆర్ ఎస్ చేసిన కషి అభినందనీయమన్నారు. ఈరోజు తెలంగాణలో ఉన్న 119 ఎమ్మెల్యే గెలుపుకు యావత్ తెలంగాణముదిరాజ్ జాతి నాయకులు పనిచేసి వారి గెలుపుకు సహాయ సహకారాలు చేయాలని ఆయన కోరారు.తెలంగాణ ఏర్పడినటువంటి ముదిరాజులు టిఆర్ఎస్ పార్టీకి ఎంతో తెలంగాణ ఉద్యమంలో పనిచేశారని తెలంగాణ గవర్నమెంట్ కు వారు సహకరిస్తూ వచ్చారని పేర్కొన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వారి ఆర్థిక అభివద్ధికి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ముదిరాజ్ కుటుంబం అభివద్ధిలో ముందుండాలని వారు కోరారు. నెల రోజులలో ఏర్పడే హ్యాట్రిక్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ముదిరాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చి వారికి కార్పొరేషన్ లోని జిల్లా స్థాయిలో గాని వారికి ఒక ప్రత్యేకమైనటువంటి పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ఏ ముదిరాజ్ బిడ్డ కూడా బాధపడొద్దు మనసులో ఎలాంటి బాధ లేకుండా నెల రోజులలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ముదిరాజ్ బిడ్డ బిఆర్ఎస్ పార్టీ కోసం కష్ట పడాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం
అక్టోబర్ 27, 2023

కడియం గెలుపునకు కృషి చేయాలి: చిల్పూర్ దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్



నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజారిటీతో గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని చిల్పూర్ దేవస్థాన చైర్మన్, క్లస్టర్ల ఇంచార్జీ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. గురువారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, క్రిష్ణాజి గూడెం, ఫతేపూర్, గార్లగడ్డ తండా గ్రామాలను కలుపుకుని, పల్లగుట్ట గ్రామంలో 70,71, 72, 73 బూత్ కమిటీలల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలోనే నియోజకవర్గ ఫలితాలు హ్యాట్రిక్ సాధించే విధంగా, అధిక మెజారిటీతో గెలిపించి కేసిఆర్ కు కానుకగా అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పుట్ట అంజనీదేవి, రవీందర్ రెడ్డి, ఎంపిటిసి సాదం నర్సింహులు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, సాదం రాజయ్య ఉప సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యారెంటీ లేని గ్యారెంటీ కార్డులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

ఇంటింటి ప్రచారంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

వ్యారెంటి లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర యువనేత జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం

మండలం లోని నెల్లుట్ల , నవాబుపేట , వనపర్తి , నేలపొగుల గ్రామం లో పర్యటించిన భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కొత్తపల్లి గ్రామంలో మీడియాని ఉదేశ్యించి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి పెద్దలు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని 38 బూత్ లలో ప్రచారం ప్రారంభించడం జరిగింది. గడప గడప కి తిరిగిన క్రమంలో పదేండ్ల సంక్షేమానికి మా ఆడపడుచులు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. భారాస పార్టీ మేనిఫెస్టోకి అద్భుతమైన స్పందన వస్తుంది. మా అభ్యర్థి కడియం శ్రీహరి మీద అపారమైన నమ్మకం ఇవాళ జనాలు చూపడం పార్టీకి గర్వకారణం . ఇవాళ ప్రతి పక్షాలను చూస్తా ఉంటే బూత్ కమిటీ లు వేసుకుందాం అంటే ఒక బూత్ కి 10 మంది కార్యకర్తలు దొరుకాని పరిస్థితి ఏర్పడింది. ఇవాళ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో భారీ మెజారిటీ దిశగా వాతావరణం కొనసాగుతూ ఉంది.పదేండ్లలో మన ప్రభుత్వం చేస్తున్న అభివధికి నిదర్శనమే మన గ్రామాల ప్రగతి. కడియం శ్రీహరి ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి . ఈ కార్యక్రమంలో వారితో పాటుగా జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్ , సర్పంచ్ డి.గణపతి , స్రవంతి ,ఎంపీటీసీ లు గోలి రాజి రెడ్డి , తీగల సిద్దు గౌడ్ , పాక్స్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్ , వట్టిపల్లి సంపత్ , బూడిద రాజయ్య తదితరులు ఉన్నారు.

పార్టీకి ప్రజలకు మధ్య వారధులు నాయకులు కార్యకర్తలు: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



పార్టీకి ప్రజలకు మధ్య వారధులు మీరు రేపటి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు రథ సారథులు కావాలి. మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడే బాధ్యత నాది. నా గెలుపు బాధ్యత మీది. అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా, వేర్వేరుగా సమావేశాలు పాలకుర్తి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బీఆర్ ఎస్ లాగా కోటి మంది సభ్యులుగా గల పార్టీ దేశంలో లేదు. కార్యకర్తలకు బీమా చేసి, చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బి ఆర్ ఎస్. అనుభవజ్ఞుడైన సీఎం కెసిఆర్ అధ్యక్షుడు, కేటీఆర్ యువ నాయకత్వం పార్టీ సొంతం. ఈ పార్టీ సభ్యులమైనందుకు మన మంతా గర్వపడాలన్నారు. తెలంగాణను సాధించి, బంగారు తెలంగాణ చేసి, దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దిన ఘనత మన పార్టీ ది. సీఎం కెసిఆర్ ది. పార్టీ ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరింది. ఇప్పుడు అవే పథకాలు మన గెలుపు నకు దోహదం చేయాలి. వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్బోధించారు. గ్రామానికి 50 మంది కార్యకర్తలను, వారి కుటుంబాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది. మీరు నన్ను విజయ తీరాలకు చేర్చే బాధ్యత తీసుకోవాలని మంత్రి చెప్పారు. గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని చర్చించారు. ఎన్నికల తర్వాత అవన్నీ చేస్తామని హామీ ఇచ్చారు.

రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ వెంపర్లాట: ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలికిచ్చిన హామీలు అమలు చేయకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే వెంపర్లాడుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర విమర్శించారు. గురువారం చిల్పూర్ మండలం ఫతేపూర్, గార్లగడ్డ తండా, నష్కల్ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో పర్యటించారు. అధికారంలోకి వస్తున్న కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ప్రజలకు ఇస్తుందని అన్నారు. తండాలను పంచాయతీలుగా చేసి, రాజకీయ స్వార్థంతో చేశారని అన్నారు. కనీస రోడ్డు సౌకర్యాలు లేక, బస్సు సౌకర్యం లేదని వాపోయారు. డబల్ బెడ్ రూం ఇండ్లు మాటలకే పరిమితమైందని అన్నారు. ప్రగల్భాలు పలుకుతున్న కడియం ఒక్క డిగ్రీ కళాశాల తెచ్చారాని ప్రశ్నించారు. రేషన్ కార్డులు లేవని, గ్రామాల్లో గ్రంథాలయాలు కూడా లేవని ఇలా అనేక సమస్యలు గ్రామాల్లో తాండవిస్తున్నాయని, కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6గ్యారంటీలను తప్పక అమలు అవుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి, గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గడ్డమీద సురేష్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, మండల బీసీసీ అధ్యక్షులు బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉమ్లు నాయక్, మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, శోభ, ఉపాధ్యక్షురాలు సుప్రియ, మౌనిక, క్రిష్ణ, రవి, రాజు, మదన్, తిరుపతి, హుస్సేన్, అనిల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మూడు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ర్యాన్డమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని జనగామ, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఈనెల 30, 31 తేదీలలో జనగామలోని ఏబీవీ డిగ్రీ కాలేజీలో, పాలకుర్తి నియోజకవర్గం కి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ బాలిక రెసిడెన్షియల్ పాఠశాలలో, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సిబ్బందికి విద్యా జ్యోతి డిగ్రీ కళాశాలలో మాస్టర్ ట్రైనర్ ఎన్నికల సిబ్బంది పీపులకు, ఏపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయాధికారి సువాసిని, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ సిపిఓ ఇస్మాయిల్, డీఈవో రాము, జిల్లా సాంకేతిక



వైజ్ఞానిక అధికారికి రాంప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల సిబ్బంది తహసిల్దారు శ్రీనివాస్, మన్సుర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను తరిమికొట్టడం కేసీఆర్ నైజం : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సహాయం చేసిన వారికి ద్రోహం చేయడం, ద్రోహం చేసిన వారికి సహాయం చేయడం, ఉద్యమంలో మొదటి నుండి ఉన్న వారిని తరిమి కొట్టడం ముఖ్యమంత్రి కెసిఆర్ నైజమని, ఆయనను మొదటిసారిగా 2001 జూన్ లో హెలికాప్టర్లో చేర్యాలకు మొదటి సారిగా తానే తీసుకువచ్చానని మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సిద్దిపేట దారిలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జనగామ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జనగామ గడ్డ ఉద్యమాల గడ్డ అని, ఉద్యమించే స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక్కడి ప్రజల్లో ఎక్కడ అన్యాయం జరిగినా వ్యతిరేకంగా స్పందించే గుణం ఉందన్నారు. మనందరం ఒకటేనని, నేను ఈ ప్రాంతం వాడినేనని, స్థానికేతరుడైన పల్లా రాజేశ్వర్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ రంగంలోకి దింపుతుందని, స్థానికేతరుడుని తరిమి కొట్టి, స్థానికుడికే పట్టం కట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమం ఉధృతం అయింది ఇక్కడి నుండే అని, చేర్యాల-జనగామ ప్రాంతంలో కొనసాగిన ఉద్యమం వరంగల్, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు విస్తరించిందని చెప్పారు. ప్రజలను మోసం చేయడంలో కెసిఆర్ కు ఎనలేని అనుభవం ఉందని, రాష్ట్రం ఏర్పడిన కొత్తలో వచ్చిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గంగలో తొక్కాలని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్, ఇంటికో ఉద్యోగం తదితర హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి దోచుకున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు మెరుగు బాలరాజు గౌడ్, సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగరావు, చిర్ర సత్యనారాయణరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హేమాచలంలో పోచారం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మంగపేట



రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన బీఆర్ఎస్ నాయకులకు అర్చకులు రాజశేఖర శర్మ, ఈశ్వరచంద్, పవన్ కుమార్ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ విశిష్టతను వివరించారు.అనంతరం తీర్ధ ప్రసాదాలు, శేషవస్త్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ఆపే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

నవతెలంగాణ - ములుగు

కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర సంపదను పెంచి ప్రజల బాగోగుల కోసం సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి దిక్సూచిగా అమలు చేస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో ఏళ్ల నుండి నడుస్తున్న పథకాలను ఆపే కుట్రలను కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని జెడ్పీచైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాష్ట్రంలో రైతుబంధు, దళిత బంధు వంటి పథకాలను నిలుపుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన సంద ర్భంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్‌రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాగజ్యోతి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 80శాతం మంది రైతులు ఉన్నారని, వారందరికి రైతు బంధును ఆపాలని అనడం కాంగ్రెస్ నాయకుల అవివే కానికి నిదర్శనమని తెలిపారు. సంక్షేమాన్ని అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కావాలో కరు వును తెచ్చే కాంగ్రెస్ నాయకుల పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యే సీతక్కకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు.



ఆసరా ఫించన్‌లను రద్దు చేయాలంటున్న కాంగ్రెస్ : వాసుదేవరెడ్డి

50ఏళ్ళుగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటీల రాజకీయాలు ఎన్నికల సందర్భంగా సంక్షేమ పథకాలను ఆపాలనే వారి నైజం మరో సారి బయట పడిం దని, ఆసరా ఫించన్‌లను కూడా రద్దు చేయాలం టున్నారని రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. రైతులకు 24గంటల కరెంట్ అవసరం లేదన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 3గంటల కరెంట్ ఇస్తారని అన్నారని తెలిపారు. 2018లో ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంతో పాటు దళిత బంధు పథకాన్ని కూడా ఆపాలని అనడం కాంగ్రెస్ నాయకుల ఓటమి భయానికి నిదర్శనమని అన్నారు. సంక్షేమ పథకాలను ఆపాలని ఎన్నికల సంఘానికి పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు ఆ ఫిర్యాదును ఉపసం హరించుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైఖరిపై నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.

ఓటమి భయంతోనే ఫిర్యాదు

రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్‌రెడ్డి

కేసీఆర్ భరోసా పేరుతో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్ని కల మానిఫెస్టో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు అవుతాయని తెలు సుకొని ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ అగ్ర నాయకులు ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశారని రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు కుటిల రాజకీ యాలకు తెర లేపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సీట్లు కూడా గెలువలేమనే పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఈ పనులు చేస్తున్నారని అన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను చెప్పులతో కొట్టి నిలదీయాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యే సీతక్క చేస్తున్న కుట్రలకు చెరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నాయకుల కుట్రలను తెలిపే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు పోరిక ధరమ్‌సింగ్, భూక్య దేవ్‌సింగ్, వెల్పూరి సత్యనారాయణరావు, బేతెల్లి గోపాల్‌రెడ్డి, గజ్జి నగేష్, కాకి పురుషోత్తం, భూక్య మురళీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఘోర పరాభవం తప్పదు : పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ -మంగపేట

వారెంట్ లేని గ్యారెంటీ పథకాలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతులమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులకు అందాల్సిన ఫలాలు అందకుండా చేసేందుకు అడ్డుపడుతుందన్నారు. బీఆర్ఎస్ ను ఎదుర్కొనే శక్తిలేక రైతు బీమా, పెన్షన్లు, రైతు బంధు వంటి సంక్షేమ పథకాలు నిలిపి వేయాలని ఎలక్షన్ కమీషన్ కు ఫిర్యాదు చేసిందన్నారు. ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను రాష్ట్రంలోని రైతులు ఖండిస్తున్నారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో రావడానికి గ్యారంటీ పథకాల ప్రకటించి ఆ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కర్ణాటకలో ఉచిత విద్యుత్ ప్రకటించి రోజులో కనీసం రెండు, మూడు గంటలు కూడా విద్యుత్ ఇవ్వని పరిస్థితులు దాపురించాయని మండిపడ్డారు. దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పతనం కోరుతున్న ఆ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌కు వచ్చి మరి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం



సుబీక్షంగా ఉందన్నారు. ఎవరు తమ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేసినా రాష్ట్ర ప్రజలు ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటారని అన్నారు.

ములుగు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియొకవర్గం నుండి బడే జ్యోతిని గెలిపించుకుంటే ఈ జిల్లాలో నాయకత్వం పెరిగి అభివద్ధి పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే అవకాశాలు వుంటాయని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతం నుండి అధికార పార్టీ నాయకత్వం లోపించడం వల్ల సమస్యలు ముఖ్యమంత్రి వరకు వెళ్లక అభివద్ధిలో కొంత వెనకబడిందన్నారు. ఈ ఎన్నికల్లో బడే జ్యోతి గెలుపుతో ఈ ప్రాంతంలోని అన్ని సమస్యలు తీరు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మెట్టు శ్రీనివాస్, కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాకులమర్రి ప్రదీప్ రావు, వత్సవాయి శ్రీధర్ వర్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట రమేష్, పచ్చ శేషగిరిరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ కాన్పు పట్టించుకోని చరిత్ర కాంగ్రెస్‌ది : పుట్ట మధుకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

అటవీ ప్రాంతాల్లోని అడబిడ్డల కాన్పు కష్టాలను పట్టించుకోని చరిత్ర కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశంలో భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగితే అటవీ ప్రాంతాల్లోని ఆడబిడ్డలు కాన్పు కోసం వాగులు దాటే పరిస్థితి లేక అనేక అవస్థలు పడ్డారని అన్నారు. వాగు కాడనే ప్రసవించిన ఆడబిడ్డ వైద్యులు లేక బిడ్డ పేగును బండ రాళ్లతో తెంపిన సంఘటనలు ఉన్నాయని, ఇన్ని కష్టాలు కాంగ్రెస్ పాలకుల పుణ్యమేనని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఏం చేశారో చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిది అని ఎద్దేవా చేశారు. చరిత్ర లేనోళ్ల గురించి చౌరస్తాల్లో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు వస్తున్నా యని అన్న ఓ వైపు తమ్ముడు ఓ వైపు ప్రజలను పైసలతో కొనేందుకు చూస్తు న్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మం థని, కాటారం కేంద్రాలుగా పేదింటి ఆడబిడ్డలకు పెండ్లిళ్లు చేస్తామని పేదబిడ్డల ఉన్నత చదు వుల కోసం హైదరాబాద్‌లో రెండు హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివించేలాఏర్పాట్లు చేస్తునట్లు



చెప్పారు. ఇప్పటికే పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించామని అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఏడాదికి గృహలక్ష్మి పథఖం ద్వారా మూడు వేల ఇండ్లు మంజూరీ చేస్తామని ప్రకటించారని, తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఏడాదికి ఐదు వేల మంజూరీ చేసేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. మంథనిలో బీఆర్ఎస్ పార్టీజెండాను ఎగురవే యాలని పిలుపునిచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కూడా ప్రజలు తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నా రని, నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలు అండగా నిలువాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీమండల అధ్యక్షులు దేవస్థానంచైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు. మహాదేపూర్ సర్పంచి శ్రీపతి బాబురైతు సమన్వయసమితి అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డ పలివెల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెండు మండలాల పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

గండ్ర సత్తన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

- **కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అనునిత్యం భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్తన్నను అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకుని, భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. గండ్ర సత్యనారాయణరావు చేపట్టిన ప్రజా దీవెన యాత్ర గురువారం 6వ రోజు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 29 వార్డులు సుభాష్ కాలనీ, రామ్ నగర్ సాగింది. ఈ ప్రజా దీవెన యాత్రలో డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే దుదిలా శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గండ్ర సత్తన్న ను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని తప్పక అమలు చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం సాయం త్రం 20, 21, 22 వార్డులు హనుమాన్‌గర్, శాంతినగర్, లక్ష్మీ నగర్ కాలనీలలో జి ఎస్ ఆర్ ప్రజా దీవెన యాత్ర చేపట్టారు. కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ 6 గ్యారంటీలతో కూడిన



కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. ఒక అవకాశం ఇవ్వండి భూపాలపల్లిని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కురిమిల్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, చల్ల రేణుక - రాములు, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, నగునూరి రజినీకాంత్, భీర్తి పృథ్వి, తదితరులు ఉన్నారు.

మైలారంలో గండ్ర గౌతంరెడ్డి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలో గురువారం బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి గడప గడ పకు తిరుగుతూ జరిగిన అభివృద్ధిని తెలుపుతూ, మళ్లి ప్రభుత్వం ఏర్పడితే చేయబోయే పనులను చెప్తూ ప్రచారం చేశారు. మరోసారి ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ నల్లాని అరుణ తిరుపతి రావు, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి, రత్నం రవి, మారగాని చందు, గాంధీనగర్ ఉపసర్పంచ్ పల్లెబోయిన కష్ణం రాజు,దౌడు రమేష్, మ హేందర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

కట్టుదిట్టమైన నిఘా నీడలో ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ 24 గంటలు సి సి కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు గురువారం అంబేద్కర్ స్టేడియం అవరణలో ఏర్పాటు చేయు భూపాలపల్లి నియోజక వర్గం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను, ఎలక్షన్ కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పరిశీలించారు. ఇప్పటికే మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి కావడంతో స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎం, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను త్వరలో తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్న అనంతరం పోలింగ్ కొరకు సామాగ్రిని తరలించడంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లను సమీక్షించుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,,అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, ఆర్ డి ఓ రమాదేవి, డిఎస్పి ఏ రాములు భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికలను సమర్ధ వంతంగా నిర్వహిం చాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల విధులు, పెండింగ్ కేసులు, మరియు నాన్ బెయిలబుల్ వారెంట్ల పైన ఎస్పి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికలను, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛయుతంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా విధులను నిర్వహించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద వివిధ శాఖల సమన్వయంతో కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. మహిళలకు సంబంధించిన నేరాల్లో, పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ(ఏఆర్) వి శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పి ఏ రాములు, కాటారం డీఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి వర్టికల్ డీఎస్పీ నారాయణ నాయక్, ఇన్‌స్పెక్టర్లు వేణు చందర్, రామ్ నర్సింహారెడ్డి, రంజిత్, కిరణ్, అజయ్ కుమార్, రవీందర్, రాజేశ్వరరావు, సూర్య ప్రకాష్ జిల్లా పరిధి ఎస్ఐలు పాల్గొన్నారు.



నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేయాలి

- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

రాబోయే అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, అన్ని డాక్యుమెంట్లతో పకడ్బందిగా నామినేషన్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్నతో కలిసి నామినేషన్ దాఖలు, స్క్రూటినీ అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు పని దినాల్లో ఉదయం



11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల లోగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ పకడ్బందిగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి ఎన్నికల వ్యయ నిర్వహణ కోసం ప్రత్యేక నూతనంగా జాతీయ బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల వ్యయ ఏజెంట్స్ వివరాలు అందజేయాలని అన్నారు. అభ్యర్థి ప్రపోజల్ చేసే వారు అదే నియోజకవర్గం నుండి ఓటరు కావాలని, రిజిస్టర్డ్ పార్టీ వారికి 1 ప్రపోసర్, రిక్యాగ్నేషన్ పార్టీ వారికి 10 మెంబర్స్ ప్రపోజర్స్ ఉండాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి పై ఏమైన క్రిమినల్ కేసులు ఉంటే వాటి వివరాలు మూడు సార్లు ప్రముఖ దినపత్రికలలో నిర్ణీత నమూనా ఫారంలో ప్రకటించాలని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చులు నిర్ణీత గడువు లోగా అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ములుగు తహసిల్దార్ విజయ్ భాస్కర్, ఎన్నికల విభాగం సూపర్‌ఇండెంట్ సంధ్యారాణి, డిటిలు విజయ్ కుమార్, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి భవన్ పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క
- బీఆర్ఎస్ వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి 200 మంది అనుచరులు కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ - ములుగు

ప్రగతి భవన్ పాలన కు చరమ గీతం పాడాలనీ,బిఆర్ఎస్ నాయకులు డబ్బులను నమ్ముకుంటే నేను ప్రజలను నమ్ముకున్ననని, నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు వాళ్ళు గెలిస్తే డబ్బు గెలిచినట్లని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం లోని నల్ల గుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డితో పాటు మాజీ వార్డు సభ్యులు బిట్ల సమ్మయ్య,బల్ల చంద్రయ్య, ముడెడ్ల ప్రభాకర్, మునిగంటి రాజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి,తో పాటు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తున్నానని అన్నారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఈనేక హామీలిచ్చి విస్మరించిందని అన్నారు. రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుతింటున్నదని అన్నారు. కాంగ్రెస్ హయాం లోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నా



రు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


త్యాగాలు మనవి బోగాలు బీఆర్ఎస్‌వి

గోవిందరావుపేట :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసింది మనమైతే భోగాలు అనుభవించేది బీఆర్ఎస్ అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. గురువారం మండలంలోని బుసాపురం గాంధీనగర్ ముద్దులగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్, తదితర పార్టీలకు చెందిన పలువురు నాయకులతోపాటు 100 మంది పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. తన చివరి శ్వాస వరకు ములుగు నియోజక వర్గ ప్రజల పక్షాన కొట్లాడుతానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పేద వారికి 5 లక్షలతో ఇల్లు కట్టిస్తామన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలి : ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో ప్రజా,రైతుల సమస్యలను కాంగ్రెస్ మేనిపేస్టోలో పెట్టాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపుయాదవ్ తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబుకు వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలంటే ఈ క్రింద పేర్కొన్న సాగునీటి ప్రాజె క్టులను తక్షణమే పూర్తి చేయాలని, కాళేశ్వర ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం చిన్న కాళేశ్వరం దామరకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వల్లెం కుంట, కుదురుపల్లి, నాగపల్లి, కుంట్లం, పలిమెల పోతారం దేవాదుల ప్రాజెక్టు పైప్ లైన్ బోర్ల గూడెంలో లింకు ఇవ్వాలని, ఇంచ్చంపల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా ముంపునకు గురవుతున్న గ్రామాల భూములకు నష్టపరి హారం చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో సింగరేణి ఓసీపీ భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు బాంబ్ బ్లాస్టింగ్ ద్వారా దెబ్బతిన్న గహాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో దామరకుంట, బోర్ల గూడెం కాలేశ్వరం, గుంజపడుగు లోని అన్ని గ్రామాలలో ధోబి గాడ్స్ నిర్మించాలన్నారు. అన్ని గ్రా మాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, మంథని కాటారం కేంద్రాల్లో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. కాటారం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, కాటారం లో బాలబాలికలకు ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గోగురామస్వామి గజ్జల రాజు గుంటి రాములు పాల్గొన్నారు.

సీజ్ చేస్తాం : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని ఎస్సై మచ్చ సాంబమూర్తి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేని నాలుగు వాహనాలను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. మొదటి తప్పుగా విడిచి పెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బండికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. లేదంటే కేసు నమోదు చేస్తామన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతుబంధు నిధులు విడుదల చేయకుండా ఆపాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసి, ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రం తాడిచెర్లలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దమనం చేసి నిరసన, ఆందోళన చేపట్టారు. సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య, మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల కోప్షన్ సభ్యులు అయుబ్‌ఖాన్ పాల్గొన్నారు.

గణపురం : రైతు బంధు, రుణమాఫీ నగదు బదిలీ కార్యక్రమాన్ని నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను గురువారం పరకాల ములుగు ప్రజల రహదారిపై దహనం చేశారు. భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ..జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గల్లంతు చేయాలని కోరారు. సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్,ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి, అంబటిపల్లి సంపత్ రావు, సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి పాల్గొన్నారు.

రైతుల, పేదల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

నవతెలంగాణ- కాటారం

రైతుల పేదల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్, కాటారం మండల అధ్యక్షులు ఎంపీ టీసీ తోట జనార్ధన్ విమర్శించారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు రాకుండా కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయడం రైతులను మోసం చెయ్యడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కష్టాలు తప్పవన్నారు. రైతుబంధు నిలిపివేయాలని ఈసికి రాసిన లేఖను కాంగ్రెస్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం భవిష్యత్తును స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బలిపెట్టకూడదని వారు సూచించారు . సీఎం కేసీఆర్ దూరదృష్టితో ప్రారంభించిన రైతుబంధు కార్యక్రమం రైతులకు అత్యంత అవసరం అని, దేశవ్యాప్తంగా స్ఫూర్తినిస్తుందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, కాటారం మండల బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మంథని నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతకని సడవలి , మహిళ నాయకులు లక్ష్మి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

నా ఆశయం మన ప్రాంత అభివృద్ధి : బాలసాని

నవతెలంగాణ-వెంకటాపురం



నా ఆశయం భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధే అని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయనను మండల కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బాలసాని విలేకరులతో మాట్లాడుతూ..నా లక్ష్యం వెంకటాపురం, వాజేడు మండలా ల అభివద్దే అన్నారు. నా 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో వలు పదవుల్లో కొనసాగా నని గుర్తు చేశారు. నన్ను భద్రాచలం నియోజకవర్గంలో నుండి దూరం చేసే ప్రయత్నం బీఆర్ఎస్ చేసింద న్నారు. 15 రోజుల క్రితం నన్ను ఆదరిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ,పి ఏ సీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, మొర్రు వాని గూడెం,బర్లగూడెం, మరికాల,బీ సి మరిగూడెం,మొర్రువానిగూడెం, నూగురు సర్పంచులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉన్నా.. జోరుగా బెల్ట్ దందా.. !

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల వ్యాప్తంగా మద్యం బెల్ట్ జోరుగా సాగు తోంది. మద్యం షాపుల్లో లభించని సరుకు బెల్టు షాపుల్లో లభిస్తుంది. బెల్టు షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకు యాజమాన్యం చిల్లు పెడు తోంది. ఎన్నికల కోడ్ మద్యం బెల్ట్ షాపులకు వర్తించదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు అంటే పట్టనట్టు వ్యవహరిస్తున్నారని చూసి చూడనట్టుగా విధులు నిర్వర్తి స్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చల్వాయి పసర గోవిందరావుపేట గ్రామాల్లో 163 వ జాతీయ రహదారి వెంట ఒక్కొక్క గ్రామంలో 10 నుండి 20 బెల్ట్ మద్యం షాపులు నిర్వహిస్తున్న కూడా దాడులు ముగిం చాల్సిన అధికార యంత్రాంగం గమ్మునుంటున్నారని అంటున్నారు. గ్రామంలో ఎక్కడ మారుమూల ప్రాంతంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారిని పట్టుకుని ఫోటోలకు ఫోజు లిస్తూ మద్యం షాపులపై దాడులంటూ గొప్పలు చెప్పు కుంటున్నారని అంటున్నారు. పెద్ద పెద్ద బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే కళ్ళుండి చూడలేని యంత్రాంగం వారిచ్చిన సమాచారంతో చిన్న చిన్న వారిపై దాడులు చేస్తూ అజమాయిసి చలాయిస్తున్నారని అంటున్నారు. పాత మద్యం షాపులు మరో నెల రోజులు ఉండడం వారి అదష్టం గా ఎన్నికలు రావడం బెల్టు మద్యం వ్యాపారానికి రెక్కలు వచ్చాయని పలువురు అంటున్నారు. మామూలు ఇచ్చే వారి షాపులు నిరంతరంగా నిరంభ్యంతరంగా కొనసాగుతున్నా యని ఎటూ వచ్చి పేద మధ్యతరగతి వాడు అమ్ముకుం టూనే వాడిపై దాడులు చేసి కేసులపాలు చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు అందరికీ సమ న్యాయం చేసే విధంగా విధులు నిర్వర్తించాలని ముందుగా 163 వ జాతీయ రహదారి వెంట నిర్వహిస్తున్న షాపులను మూసి వేయించి తమ నిజాయితీని ప్రజల ముందు ఉంచాలని అంటున్నారు.

విరివిగా దాడులు నిర్వహిస్తున్నాం. ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్టు మద్యం షాపులపై విరివిగా దాడులు నిర్వర్తిస్తున్నాం. సమాచారం ఇస్తే ఎక్కడ వెనక్కి తగ్గడం లేదు. ఒకచోట దాడులు నిర్వహిస్తున్న క్రమంలో మరోచోట ఎస్కేప్ అవుతున్నారు. ప్రతినిత్యం దాడులు కొనసాగిస్తున్నాం. బెల్టు మద్యం షాపులు, గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు కొనసాగిస్తూ వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్నాం.

కేసులు నమోదు చేస్తున్నాం : ఎస్సై ఎస్కే మస్తాన్



ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మండలంలో చాలా ప్రదేశాల్లో గుడుంబా తయారీ కేంద్రాలు విక్రయ కేంద్రాలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించాం. ఇప్పటివరకు 25 పైగా కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాం. ముందు ముందు కూడా ఈ దాడులు కొనసాగుతాయి. గుడుంబా తయారు చేసే విక్రయించే వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగు తుంది. లైసెన్స్ మద్యం యాజమాన్యంతో కూడా చర్చలు జరపడం జరిగింది. బెల్టు షాపుల నియంత్రణకు కృషి చేస్తాం.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ -ములుగు

వెంకటాపూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన అటికే మురళీధర్,తాడురి మహేందర్ కొండ మల్ల అనీల్,ఇండ్ల సరంగం,గుర్రం రాయమల్లుకల్లేపు పైడి తో పాటు 30 ముదిరాజ్ కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 320 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముం చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ అన్నారు. తెలం గాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రాన్ని మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుందన్నారు. ని యంత పాలనలో రాష్ట్రం ప్రమాదపు టంచుల్లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలన్నింటిని అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల జోష్...

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని మల్హర్,ముత్తారం,కాటారం,మహాదేవపూర్, పలిమేల తోపాటు పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీలో వలసలు కొనసాగు తున్నా యి. మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, కొయ్యుర్ తదితర గ్రా మాల్లో వలసల పరంపర కొనసాగుతోంది.ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని ప్రచారం జరగడంతో కాంగ్రెస్ లో చేరికలు జోస్ పెరుగు తుంది.ఇన్నాళ్ళ బీఆర్ఎస్‌లో అసమ్మతితో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు,ఇప్ప మొండయ్య, సంగ్గెం రమేష్, ఉప సర్పంచ్ చెంద్రయ్య, నాయకులు కేశారపు చెంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ లోకి వలసల పర్వం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అన్నారం గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలకి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని మాట నిలబెట్టుకునే పార్టీ అని విశ్వాసంతో, ఇంతక ముందు చేసింది ఇక ముందు కూడా చేసి చూపిస్తదనే నమ్మకంతో రఫీక్, షారుక్, ఇంతియాజ్ కాంగ్రెస్ పార్టీలోకి గురువారం చేరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సలాఉద్దిన్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి గయాజ్ ఖాన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజాస్ అహ్మద్,అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు బీరం బాపు రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంచినీళ్ళ దుర్గయ్య,సర్పంచ్ శేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ యూత్ సెక్రెటరీ నగేష్ యాదవ్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి మాదరి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంథని నియో జకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవల కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా గురువారం మండల కేంద్రంలో మహదేవ పూర్ మండలం మహదేవ పూర్ బొమ్మపూర్, అన్నారం, రాపెల్లి కోట గ్రామాలకు చెందిన సుమారు 200 నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాల పల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.70 వేల నగదు పట్టివేత

నవతెలంగాణ- తాడ్వాయి

ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో గురువారం రూ. 70 వేలు తరలిస్తుండగా ఎలక్షన్ కమిషన్ ఫ్లయింగ్ స్కాడ్ టీం సదయ్య ఎగ్గడి, హెడ్ కానిస్టేబుల్ కాంతారావు పట్టుకున్నారు. పట్టుకున్న డబ్బులు జిల్లా గ్రీవెన్స్ కమిటీ కలెక్టర్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి, వెంకటాపూర్, ములుగు మండలాలలో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా జంగాలపల్లి క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఆధారాలు లేకుండా రూ. 70 వేలు పట్టుబడినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నిజమైన ప్రజాస్వామ్యంలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి

- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి, సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు యావత్ తెలంగాణ తోపాటు, మంథని నియోజకవర్గ ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ,చేరికల కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉటుందని, పెదొల్లకు సంక్షేమ పథకాలు అమలు కా వాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500., రూ.500 కి గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేల పెట్టుబడి సహాయం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు, సంవత్సరానికి రూ.500 వరి పంట కు పంట బోనస్, గహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్తు ఫ్రీ,ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలం మరియు రూ.5 లక్షలతో ఇండ్ల నిర్మాణం,ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం,యువ వికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5 లక్షలతో విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్,చేయూత పథకం కింద 4వేల రూపాయలు వద్దులకు నెలకు పింఛన్లు,రూ.10 లక్షలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీఎన్జీవోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు

నవతెలంగాణ- ములుగు



గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం నిరంతరం కృషి చేస్తుందని టీఎన్జీవోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ మోహన్ రావు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని గురువారం ములుగు గ్రామపంచాయతీ భవనంలో అధ్యక్షులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి వరంగల్ కోఆర్డి నేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని గెజిటెడ్ అధికారులందరూ ఐకమత్యంగా ఉండాలని, ఎవరికి సమస్య వచ్చినా అందరూ ఒక్కటై సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించు కోవాలని సూచించారు. తమ సంఘానికి ప్రత్యేకంగా ఒక భవనాన్ని నిర్మాణం చేయుటకు కలెక్టర్ జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించడమే కాకుండా ప్రహరీ నిర్మాణం కూడా చేపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో భవనాన్ని నిర్మించటానికి కృషి చేయాలని సూచించారు. జిల్లా గెజిటెడ్ అధికారులు ఏర్పాటు చేసుకున్న హౌసింగ్ సొసైటీ సంఘ బాధ్యులకు అభినందనలు తెలిపారు. హౌసింగ్ సొసైటీ ద్వారా వెనుకబడిన ములుగు జిల్లాలో పనిచేయుచున్న గెజిటెడ్ అధికారులకు ఇండ్ల స్థలాలు సమకూర్చేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేటకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్ కుమార్, జిల్లా కార్యదర్శి దామోదర స్వామి, కోశాధికారి సంతోష్, వసంత రావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ప్రేమలత, హేమలత, మల్లీశ్వరి, ఎంపీడీవో ప్రవీణ్ పాల్గొన్నారు.

మంథని కాంగ్రెస్ పార్టీ బీటలు కదలాలి : పుట్ట మధు

నవతెలంగాణ -మహాముత్తారం

మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాలుబై ఏళ్ల నుండి ఒకే కుటుంబం ఓకే పార్టీ నిర్మించుకున్న బీటలను బద్దలు కొట్టాలని పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. గురువారం మహాముత్తారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికలపై జరుగుతున్న వివిధ సర్వేల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమనే సంకేతాలు వస్తున్నాయని అన్నారు. ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఎనిమిది వందల మంది వచ్చిండ్లంటేనే అక్కడ గెలుపు ఖాయమైందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహాముత్తారం మండలంలో ఈసారి మూడు వేల మెజార్టీ వస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అనేక అబద్దాలతో పాటు ఎన్నికల రెండు రోజుల ముందుగా డబ్బులు పంచి గెలిచారని, కానీ ఈసారి ప్రజల్లో చైతన్యం చూసి ఎక్కడ నిలదీస్తారనే భయంతో ముందుగానే ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నా రని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మా ప్రభుత్వం లేదంటూ ఎమ్మెల్యే మాట దాటవేశాడని, అలాంటి నాయకుడికి మళ్లీ ఓటు వేసి వృధాచేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోను తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. మీ ఇంటి బిడ్డగా ఒకసారి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపించానని, కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి తనను దూరంచేసుకున్నారని, అలాంటి పరిస్థి తులు రాకుండా చూడాలని, రాబోయే ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

విస్తృతంగా మాజీ మావో చంద్రన్న కార్నర్ చర్చలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలతో మంథని ఎమ్మెల్యే అభ్యర్థి బంధారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న గురువారం కార్నర్ సమా వేశాలు నిర్వహించి చర్చ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లా డుతూ తాను మంథని నియోజక వర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న పరిణా మలపై కలత చెంది, అందరి ఆశీర్వాదంతో రాజకీ యాల్లోకి రావడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. నాయకుల అభివృద్ధి మాత్రమే జరిగింది తప్ప, ప్రజలు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వచ్చే నాయకుడు ఒకరైతే, మంథని నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టి వేల కోట్లు దోచుకున్న నాయకుడు ఇంకొకరు అన్నారు.

మహాదేవపూర్ మండలంలో లక్షల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి ఇతర ప్రాంతా లకు నీళ్లను మళ్ళించి,మంథని నియోజకవర్గాన్ని మాత్రం ఒక వైపు వరద ముంపు ప్రాంతంగా, మరోవైపు నీళ్ల లేక కరువు ప్రాంతంగా ఉందని తెలిపారు. నిత్యం వందల లారీల్లో వేల కోట్ల ఇసుకను తరలిస్తూ, రోడ్లను ధ్వంసం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటూ, తాము మాత్రం జేబులు నింపుకుంటారని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే వాటిని అమ్మే దగ్గర నుండి పైసలు అకౌంట్ లో పడే వరకు నానా అవస్తలకు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. జనం కోసం నాడు జంగల్ లో పోరాడిన, నేడు జనం మధ్యలో మీ కోసం పోరాడడానికి మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడి సుదర్శన్, ఎరుకల సంఘము రాష్ట్ర అధ్యక్షులు రెవే ల్లి శంకర్, నియోజకవర్గం ఎస్ సీ పి ఇంచార్జి బుర్ర శివ,తుడుం దెబ్బ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మడే కుమార్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, మద్దతుదారులు సంతోష్, ముత్తయ్య, పోచయ్య, రైతులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.

సంక్షిప్త వార్తలు.....

రైతుబంధుపై ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు

- బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ రెడ్ కో చైర్మన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణలో రైతు సంక్షేమ పథకాలు, రైతుబంధు నిలిపివేయాలంటూ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ములుగు మండల ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ రెడ్ కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం ములుగు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ కుట్ర చేయడం అంటే రైతులను అన్యాయం చేయడమేనని అన్నారు. ఇలాంటి కుట్రలు మాని రైతుల మేలుకు సహకరించాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా. గత సంక్షేమ పథకాలు కొనసాగించవచ్చని ఎన్నికల కమిషన్ చెప్పినా రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో అదరణ పొందుతున్నాయన్న అక్కసుతోనే రేవంత్‌రెడ్డి కుట్రలకు తెర లేపారని, కుట్రతో ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ములుగు మండల ఎంపీపీ శ్రీదేవి సుధీర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, దివంగత మాజీ మంత్రి చందులాల్ తనయుడు ధరమ్ సింగ్, నాయకులు శరత్, విజయ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు

నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదవశాత్తు పదవ తరగతి చదువుకున్న మిత్రుడు మృతి చెందిన కు టుంబానికి మేమున్నామంటూ రూ.85వేల ఆర్థిక సహాయాన్ని అందించి తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఆకుల రాంబాబు(36) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు 2003- 2004 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని జమ చేసి మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం జమ చేసిన రూ.85 వేల రూపాయలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మామిడిల శ్రీనివాస్,తౌటం నవీన్,పెరుమాండ్ల రాజు,గోపాగాని మహేష్, శ్రవణ్, నవీన్, విజయ్,నరేంద్ర చారి,రంజిత్, కుమార్ రమణ చారి, సురేష్, సామల రాము, అనిల్, శరత్, వెంకటేష్,పాషా రాకేష్ సరోత్తం,కిరణ్, రాజు, మమత రాజేందర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి : బీజేపీ

నవతెలంగాణ-గణపురం

కెసిఆర్ కుటుంబ పాలనకు చమర గీతం పాడాలని బిజెపి అభ్యర్థి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు గురువారం మండలంలోని చేల్పూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో మండల బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై మాట్లాడారు వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని ప్రతి ఒక్కరూ ప్రతి బూతు నుంచి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి పాలన పై ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ జిల్లా నాయకులు బాస్కర్ రావు అయిత నరేష్, పాపిరెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు అరుణా, దామోదర్. మొగిలి కూమార్, రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్, అకుల శ్రీనివాస్, జెట్టి శివకూమర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా....

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు మామిడి తిరుపతి తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి, మండల స్థాయి జిల్లా స్థాయి వరకు అనేక హోదాల్లో పని చేశానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఏ పిలు పునిచ్చిన పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేస్తూ తన వంతు కృషి చేశానని, ఏ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఉన్నాన్నారు. సీనియర్ నైనా నాకు పార్టీలో ప్రస్తుతం కొనసాగుతున్న కొందరు వ్యక్తులు సముచిత స్థానం కల్పించకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ పార్టీపరమైన వ్యవహారాలకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ కార్యకర్తలకు జరుగుతున్న అవమానాన్ని భరించలేక తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు ఆయన అన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు 20మంది బీఆర్ఎస్ నాయకులపై కేసు

నవతెలంగాణ-గణపురం

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినందుకు 20 మంది బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు గురువారం టి పి సిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని పరకాల ములు గు ప్రధాన రహదారిపై దగ్ధం చేయగా ఎంసీసీ అధికారిని అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడం వల్ల ఎలాంటి ర్యాలీలు, కానీ సభలు కానీ నిర్వహించాలంటే ముందస్తు పర్మిషన్ తీసుకోవాల్సి ఉందన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా గణపురం సెంటర్‌లో దిష్టిబొమ్మ దగ్ధం చేసిన విషయంలో గణపురం మండల బీఆర్ఎస్ నాయకులపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరు కూడా ముందస్తు పర్మిషన్ తీసుకోకుండా ఎలక్షన్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేస్తే వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు ....పెరుగుతున్న చలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర వ్యాప్తంగా చలి వాతావరణం నెలకొంది. నాలుగైదు రోజులు క్రితం వరకు పగలు,రాత్రి సమయాల్లో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. రుతుపవనాలు తిరుగుముఖం పట్టడంతో రాష్టం వైపు చల్లని గాలులు విస్తున్నాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా కిందకు పడిపోయాయి. ఉదయం పూట పొగమంచు కమ్మేస్తోంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో మండలంలో కనిష్టంగా 19.5 డిగ్రీలు, గరిష్టంగా 17.2 డిగ్రీలు నమోదు అవుతున్నాయి.

సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-రఘునాథపల్లి



బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి మరోసారి ప్రచారం చేయాలని, మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిపించాలని మాజీ జెడ్పిటిసి, రైతు సమన్వయ సమితి జనగామ జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, నామాల బుచ్చయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం రఘునాథ్ పల్లి మండలం గబ్బెట, కిలాషాపురం, కంచనపల్లి గ్రామాలలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. అభివద్ధికి నిదర్శనం కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు లోనే శ్రవణ్ కుమార్, వడ్లకొండ శివకుమార్ గౌడ్, జిట్ట వీరస్వామి, చెంచు రమేష్ రెడ్డి, ఏదునూరి గట్టేశం, హుస్సేన్ నాయక్, రజాక్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో కొమ్మూరి ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి స్తానిక బస్టాండ్ చౌరస్తా వరకు మాజీ శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మెన్ కంచె రాములు, చీటాకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఉడుత రవి, మేడె శ్రీనివాస్, కౌన్సిలర్లు అరుణ, ముస్త్యాల చందర్, శ్రీశైలం, రాంచందర్, మోటె శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, పిట్టల సతీష్, శ్రీరాం శ్రీనివాస్, బందారు శ్రీనివాస్, మోర్త ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారులను కాంగ్రెస్ నాయకులు కలుస్తూ పార్టీ ఇచ్చిన హామీలను వివరించారు.



బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు: అన్నం బ్రహ్మరెడ్డి

నవతెలంగాణ-జఫర్‌గడ్

బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారంలో ప్రజలు భ్రమరతం పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ క్లస్టర్ ఇంచార్జ్ అన్నం బ్రహ్మరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోగ్రామ క్లస్టర్ ఇంఛార్జి లు, సీనియర్ నాయకులు, కార్యకర్తల సహకారంతో, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని,ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మరెడ్డి క్లస్టర్ ఇంఛార్జి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ మాట్లాడుతూనియోజకవర్గ అభివద్ధి వాయువేగంతో జరగాలంటే, కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కేసిఆర్ కిట్టు, ఆసరా పెన్షన్ లు, సన్నబియ్యంవంటి,సంక్షేమ పథకాలు అందించిన, కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, కోరారు. ఏ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిందని అన్నారు.ఆయా గ్రామాల ముఖ్యనాయకులు, అంతా కలిసి, ఈ ఇంటింటి ప్రచారం లో పాల్గొని, ఈ సందర్భంగా.తీగారం, తిమ్మంపెట్, తమ్మ డ పల్లి (ఐ), హిమ్మత్ నగర్, తిమ్మాపూర్ తమ్మడపల్లి జి గ్రామాలతో పాటు గ్రామ క్లస్టర్ ఇంఛార్జి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు ఎర్ర నరేష్ , గాదేపాక అనిత సుధాకర్ బాబు , మంద మల్లయ్య, గోనె జయపాల్ రెడ్డి, తాటికాయల అశోక్ , పొన్నాల జ్యోతి నాగరాజ్ ఎంపిటిసి లు - గోనె సంధ్య రాజేష్, యార నీలమ్మ సోమి రెడ్డి, పెండ్లి స్వామి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రఘునాథపల్లి

దేశంలో, రాష్ట్రంలో సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని, కాంగ్రెస్తోనే అభివద్ధి సాధ్యమని మాజీ జెడ్పిటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మేకల నరేందర్, రమేష్ పటేల్, రవి గౌడ్ అన్నారు. గురువారం వివిధ గ్రామాల్లో పర్యటించి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం రానుందని వారు చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీ రెండో వార్డు సభ్యుడు ప్రవీణ్ మూడో వార్డు సభ్యుడు వాంకుడోత్ యాకూబ్ యూత్ అధ్యక్షులు మహేష్ తో పాటు యూత్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలన విసిగి చెందిన పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న సరిఐన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహేందర్ చేరికల కమిటీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి నాయకులు వీరన్న నాయక్ యాకోబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘనపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు గురువారం మండలం లోని నెల్లుట్ల గ్రామం లో సోనియా గాంధీ ప్రవేశ పెట్టినా 6 గారెంటీ పథకాలను గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరించడం జరిగింది.. ఈ ప్రచార కార్యక్రమంలో సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్,క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ సీనియర్ నాయకులు రామలింగం,నర్సింగ యాదగిరి ఏస్తపురం కిష్టయ్య ఎర్ర లక్ష్మయ్య మారబోయిన ఉప్పలయ్య, కడకంచి గట్టయ్య,నల్ల అబ్బసాయిలు, సమ్మెట శ్రీనివాస్, తుపాకుల వెంకటేష్,శివరాత్రి ఎల్లయ్య,మారబోయిన సత్తయ్య, గజ్జెల చంద్రయ్య, దామెర మల్లేష్, దామెర లింగం, కుర్రెముళ్ళ. లక్ష్మీనారాయణ గ్రామఉపాధ్య క్షులు బొజ్జం లక్ష్మణ్,మాచర్ల మహేందర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ కిరణ్ దామెర లింగం దామెర నవీన్ రాజు గొరిగె శ్రీధర్ దామెర నరసింహులు నల్ల కష్ణ, మామిడాల కరుణాకర్ దామెర మహేష్, మాటూరి రాజు ఆరె బాల గణేష్ దామెర దినేష్ దామెర విక్రమ్ దీకొండ ప్రసాద్ వడ్డేపల్లి కర్ణాకర్ నల్ల గణేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-నర్మెట్ట

సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూన్న కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నర్సింహ్మా రెడ్డి, అన్నారు. గురువారం ఉమ్మడి మచ్చు పహాడ్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేస్తున్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు తథ్యంమని జనాల్లో కాంగ్రెస్ చేసిన పనులు మరియు నర్మెట్ట కు కొమ్మూరి ఎన్నో అభివద్ధి పనులు చేశారని జనాలు అంట్టున్నరని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్యా జయరాం నాయక్, , కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శారాములు, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, మచ్చు పహాడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజయ్య మాజీ సర్పంచి కుమారస్వామి, భైరగొని అజనేయులు, కాంగ్రెస్ నాయకులు బండి అశోక్, మలకపేట మాజీ సర్పంచి బలసింగ్ నాయక్, ఏనుగుల రవీందర్ రెడ్డి, బుర్ర రాజు, నరేష్, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లో ఐరిష్ విధానం తప్పని సరి: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023-25 వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐరిష్ విధానం ద్వారా నేరుగా రైతు ధాన్యం విక్రయిస్తారని, ఆయా కేంద్రాల్లో అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి శిక్షణ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి నాలుగు సెక్టార్ల ద్వారా రవాణా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యాన్ని తనిఖీ చేసి నిబంధనల ప్రకారం టోకెన్‌లను పంపిణీ చేయాలని, తద్వారా ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. నాణ్యమైన గన్నీ సంచులను పంపిణీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను కల్పించి విధులు కేటాయించిన అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, డిఎస్ఒ రోజా రాణి, డిఎఒ వినోద్‌కుమార్, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, రైస్ మిల్లర్లు, ఎఈఒలు, సిఒలు పాల్గొన్నారు.



● కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

పెంబర్తిలోని (పాత విబిఐటి) మహాత్మా జ్యోతిరావు పూపలే కళాశాలలో ఏర్పాటు చేసే ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆర్ఒలు మురళీకృష్ణ, రామూర్తిలతో కలిసి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పరిశీలించారు. కౌంటింగ్‌కు కావల్సిన రూముల వివరాలు, భద్రతా చర్యలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరనున్న టిడిపి మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ



నవతెలంగాణ-ఇనుగుర్తి

వరుస చేరికలతో మంచి జోష్ పొందుతున్న కాంగ్రెస్ కు బిఆర్ఎస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తనదైన శ్రేణిలో చెక్ పెట్టారు. మండల కేంద్రానికి చెందిన క్రీ.శే, గండు ఐలయ్య సతీమణి టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మను 27న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోవు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ సమక్షంలో పార్టీలో చేరడానికి తమ స్వగహానికి వెళ్లి శంకర్ నాయక్ కోరారు. వారితో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, మరియు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మర్రి రంగారావు కలిసి పార్టీలో చేరాలని ఆమెను ఆహ్వానించారు. సావిత్రమ్మ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం తోనే అన్ని కులాలకు బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందని ఇనుగుర్తి మండలం కలగా చూడకుండా కేంద్రాన్నిగా ఏర్పాటు చేసినందుకు పార్టీలో తమ బలగంతో చేరుతున్నానని విలేకరుల సమక్షంలో అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎలక్షన్ ఇంచార్జ్ జాటోత్ హరీష్ నాయక్, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పార్టీ అధ్యక్షుడు బేతమాల చంద్రయ్య, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, అయ్యగారి పల్లి సర్పంచ్ మామిడి శోభన్, లాలు తండా సర్పంచ్ జాటోత్ రామన్న, ఎంపీటీసీ-3 మాలోత్ మంజుల మంగ్య నాయక్, మాజీ సర్పంచ్ సట్ల బిక్షం, యువ నాయకుడు గడ్డం శ్రీకాంత్, గౌడ సంఘం అధ్యక్షుడు ఉమా గాని మల్లయ్య కందునూరి వెంకన్న, పరుపాటి దేవేందర్ రెడ్డి, గాడుదుల రాజన్న, జక్కుల రవి, నాగరాజు, పవన్, మురళి ఉమ్మడి గ్రామాల నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నరసింహుల పేట

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన డోర్నకల్ బిఆర్ఎస్ యువ నేత డిఎస్ రవిచంద్ర గురువారం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకి ప్రజలకు మధ్య వారధులు మీరు.రేపటి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు రథ సారథులు కావాలి. మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడే బాధ్యత డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు బాధ్యత మీది. అంటూ రవిచంద్ర అన్నారు. మండలం లోని వివిధ గ్రామాల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా, సమావేశాలు పార్టీ కార్యాలయంలోనిర్వహించారుబి అర్ ఎస్ లాగా కోటి మంది సభ్యులుగా గల పార్టీ దేశంలో లేదు. కార్యకర్తలకు బీమా చేసి, చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బి అర్ ఎస్. అనుభవజ్ఞుడైన సీఎం కెసిఆర్ అధ్యక్షుడు, కేటీఆర్ యువ నాయకత్వం పార్టీ సొంతం. ఈ పార్టీ సభ్యులమైనందుకు మనమంతా గర్వపడాలి అన్నారు. తెలంగాణను సాధించి, బంగారు తెలంగాణ చేసి, దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మన పార్టీ ది. సీఎం కెసిఆర్ ది. పార్టీ ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరింది. ఇప్పుడు అవే పథకాలు మన గెలుపు నకు దోహదం చేయాలి. వాటిని విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఉద్బోధించారు. గ్రామానికి 30 మంది కార్యకర్తలను, వారి కుటుంబాలను అభివృద్ధి చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని



ఆయన అన్నారు ఈసారి కూడా డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సురేష్, ఎంపీటీసీ అనిల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వంశి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరన్న, దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్, వీరస్వామి, పటేల్ రామన్న గౌడ్, పార్టీ నాయకులు కోటగిరి చంద్రశేఖర్, తోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కోరం సమక్షంలో 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



. నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వీరాస్వామి, వార్డు సభ్యులు సహా మరో 200 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగ్గుతండా ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ..ఎమ్మెల్యే హరిప్రియ దంపతుల మాయమాటలు నమ్మి గడిచిన ఎన్నికల్లో వారి విజయానికి అహర్నిశలు కష్టపడి పనిచేసినా కనీస గుర్తింపు లేకుండా పోయిందని, జగ్గుతండా గ్రామ పంచాయతీకి సంక్షేమ పథకాల అమలులో మొండిచేయి చూపారని, మాయమాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టడంలో కల్వకుంట్ల కుటుంభాన్ని సైతం హరిప్రియ దంపతులు మించిపోయారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముసలయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాము నాయక్, సర్పంచ్ బోడా రమేష్, ఎంపీటీసీ తిరుమల శైలజా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుమల రెడ్డి, గ్రామశాఖా అధ్యక్షుడు నాగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సనప సోమేష్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాండు రాజు, నాయకులు రాసమళ్ళ నాగేశ్వరరావు, భూక్యా ప్రవీణ్, బోగ్గారపు నాగేశ్వరరావు, పూసం రమేష్, పోతుగంటి సుమన్, తునికిపాటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జెడ్పీ చైర్మన్ కోరం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉమ్మడి కొత్తపేట గ్రామపంచాయతీ నందు నిర్వహిస్తున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య రెండోరోజు ప్రచారంలో పాల్గొని ఎస్టీ కాలనీ, కొత్తపేట తండా, గౌడ బజార్, కొత్త పాట ఎస్సీ కాలనీ, యాదవ్ కాలనీలలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోవు అభివద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సనప సోమేష్, రాసమళ్ళ నాగేశ్వరరావు, వడ్లమూడి సురేష్, పూసం రమేష్, పోతుగంటి సుమన్, తిరుమల రెడ్డి, ధనసరి వీరభద్రమం, శ్రీను, వడ్డెర పుల్లయ్య, పసుపులేటి సతీష్, చల్లా సురేష్, సాయి, బాలరాజు, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు అడిగే నైతికత కడియంకు లేదు : టీడీపీ



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రానున్న శాసనసభ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిని నిలబెడతామని, ఓట్లు అడిగే నైతిక అర్హత కడియకు లేదంటూ టిడిపి సాంస్కతిక విభాగం రాష్ట్ర నాయకులు ఎస్కె రాజు ధ్వజమెత్తారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివద్ధని చెప్పుకుంటున్న కడియం ఏం చేశాడో చెప్పాలని దుయ్యబట్టారు. ఉపము ఖ్యమంత్రి, ఎమ్మెల్సీగా, నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. రాజయ్య, కడియం శ్రీహరిల మధ్య విభేదాలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. నాటి సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన దేవాదుల ఎత్తిపోతల పథకం, మల్లన్న గండి, ఆర్టీసీ బస్టాండు, జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకులంతో పాటుగా అదనంగా బీటీ,సీసీ రోడ్లు వాటర్ ట్యాంకులు, అదనపు పాఠశాల గదులు తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగినవేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు ఎడ్ల మల్లేష్, రామచంద్రయ్య, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-తరిగొప్పుల

నమ్మదగిన ముందస్తు సమాచారం మేరకు మండల పరిధిలోని వచ్యా తండా గ్రామ శివారులో గల వెంకట్ తండాలో తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తుల దగ్గర ప్రభుత్వ నిషేధిత 19 లీటర్ల , 5700విలువ గల గుడుంబా గురువారం పట్టుబడినట్లు స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు కుటుంబాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో డప్పు శిక్షణ



నవతెలంగాణ-నర్మెట్ట

జానపద కళారూపాలకు జీవం జడ, కొప్పు కోలాటం కు నిలయమైన నర్మెట గ్రామం ఇంకా అనేక జానపద కళారూపాలను పరిచయం చేసుకుంటూ ముందుకు వెళ్తుంది. కళలపై ఆసక్తి గల అనేకమందికి అవగాహన కల్పిస్తూ, వాటిని నేర్పిస్తూ రోజురోజుకు కళా రంగాల్లో అభివద్ధి చెందుతున్నారు. ఈ తరుణంలో జానపద సంగీత వాయిద్యం అయినటువంటి డప్పు విన్యాసాలను నేర్పించాలని నర్మెట గ్రామ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి ప్రోత్సాహంతో జానపద కళలకు నిలయమైనటువంటి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద కళలలో శాస్త్రీయ పద్ధతిలో డప్పు నేర్చుకొని డప్పు వాయిద్యంపై ఎంఫిల్ పూర్తిచేసి తెలంగాణ భాషా సంస్కతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని లలిత కళ తోరణం లో 2 శిక్షణ శిబిరాలను విజయవంతంగా పూర్తి చేసిన అనిల్ ఆర్ట్ బీట్ క్రియేషన్స్ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ ను పిలిపించి శాస్త్రీయ పద్ధతిలో డప్పు దరువులు, అడుగులను 20 రోజులపాటు ఆసక్తి గల వారికి శిక్షణను ఇప్పిస్తున్నారు. నర్మెట అంబేత్కర్ యూత్ డప్పు కళా బందానికి గ్రామ సర్పంచ్ అమెడపు కమలాకర్ రెడ్డి గురువారం 20 డప్పులు మరియు 20 జతల గజ్జెలు భాహుమతిగా అందించారు.. అలాగే సంగీతం పుట్టిందే డప్పు ద్వారా అని గ్రామ సర్పంచి అన్నారు. డప్పు కళాకారులుగా తీర్చిదిద్ది మన గ్రామానికి మంచి పేరు తేవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో జంగిటి అంజన్నఅంబెత్కెర్ యూత్ సభ్యులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప సన్నాహక మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలు, ఉపకులాలు ఐక్యంగా ఉద్యమించి మరో అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని, అందులో భాగంగానే నవంబర్ 18న ఛలో హైదరాబాద్ లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈసభను జయప్రదం చేసేందుకు నాయకులు కార్యకర్తలు శ్రమించాలని ఎంఎస్పీ జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ అన్నారు.గురువారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు కొంపెల్లి నాగార్జున మాదిగ అధ్యక్షత వహించగా, వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగలకు, ఉపకులాలకు భవిష్యత్తు ఉంటుందని, ఆ భవిష్యత్తు కోసమే, పాలకుల మోసాన్ని ఎండగడుతూ మన జాతి ఆకాంక్షను సాకారం చేసేలా మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల్ని పోరాటానికి సన్నద్ధం చేసేందుకు జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో మాదిగల విశ్వరూప సన్నాహక మహాసభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజననేత మాన్యశ్రీ మందకష్ణ హాజరు అవుతున్నందున, ఈసభను విజయవంతం చేసేందుకు మండల, జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల కన్వీనర్ గద్దం సోమరాజు, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్యాట యాదయ్య మాదిగ, ప్యాట ముత్తయ్య మాదిగ, రాగల్ల రామయ్య, తుడి యాదగిరి, శాపురం నరేశ్ మాదిగ, నల్ల నర్సయ్య మాదిగ, గట్టగల్ల కష్ణ, గట్టగళ్ళ బంగారి, గ్యార రాం నర్సయ్య, బాకి మహేష్, వేముల నరేశ్, గట్టగల్ల మహేందర్, బర్రె ఎల్లయ్య, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాత్..



నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటుతో పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు పోలీసులు అధికారులు తెలిపారు. గురువారం హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారుల రఘునాథపల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీసులు, ఉన్నతాధికారులు, కేంద్ర బలగాలు, సిబ్బందితో కావత్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును నిర్ణయించుకోవాలని, ప్రలోభాలకు గురి కావొద్దన్నారు. అవసరమైన చోట కేంద్ర బలగాలను నియమిస్తామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల నియమాలను తప్పక పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరుల సంఘం అధ్యక్షునిగా సుధాకర్ ఎన్నిక

నవతెలంగాణ-తరిగొప్పుల



తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం జనగామ నియోజకవర్గ అధ్యక్షునిగా మండల పరిధిలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన అనంతరం సుధాకర్ ను తెలంగాణ కుమ్మరుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు చంద్రయ్య, లక్ష్మణ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పై ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో సంక్షేమ పథకాలు పై ప్రచారం గురువారం చేపట్టారు.మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయిలో ఇంటింటికి వివరించారు. బూత్ నం.213లో గడపగడపకు బిఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా కూలీలకు మేనిఫెస్టోను అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం ,మండల యూత్ అధ్యక్షులు గట్ట గల శ్రీహరి , తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ బీఆర్ఎస్ నాయకులను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంతో పాటు జయ్యారం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, ప్రతి ఒక్క సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. మీరందరి సమిష్టి కృషితో మరోసారి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. అందరికీ న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే రెడ్యానాయక్ వ్యూహాత్మకమైన ఆలోచనతో ప్రచారంలో ముందుగానే నియోజకవర్గ అన్ని గ్రామాలలో ప్రచారం చేశారు. మరొకసారి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు, మేనిఫెస్టో తో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.



రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఒక వ్యక్తి రక్తదానం మరొక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు . ఈనెల 21వ తేదీ నుండి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల వరోత్సవాలలో భాగంగా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అనుసంధానంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగి జీ పాటిల్ హాజరు అయ్యారు.మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని స్టేషన్స్ పరిధి నుండి యువకులు ఉత్సాహంతో రక్తదానం చేసారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ తమ వంతు రక్తదానం చేసినారు పోలీస్ సిబ్బంది తో పాటు మహబూబాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుండి 180 మంది పైగా ప్రజలు స్వచ్చందంగా రక్తదానం చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అమరవీరుల తమ ప్రాణత్యాగం చేసిన వారందరికీ ఇలాంటి కార్యక్రమాల ద్వారా నివాళి అర్పించాలని అన్నారు. నాతో పాటుగా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, మరియు యువకులు స్వచ్చందంగా వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుంది అన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి వున్న విలువ అటువంటిది, రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవండి అన్నారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు కతజ్ఞతలు తెలియజెసరు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ,మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్ఐ లు మరియు మహబూబాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్. ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి చేరికలు



నవతెలంగాణ-గంగారం

గంగారం మండలం కేంద్రంలోని మడగూడ గ్రామంలో మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో మడగూడ గ్రామంలో సుమారుగా వందమంది పై గా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రంలో ప్రజాదరణ లభిస్తుందని పథకాలను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వారికి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆహ్వానించిన వారికి కండువా కప్పి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ ని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేస్తాయని రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు టిఆర్ఎస్ కు శ్రీరామరక్ష అన్నారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ బాలకష్ణ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు టి ఆర్ ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కమిటీని ఎన్నిక చేసినట్లు మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి తెలిపాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర తో కలిసి గురువారం పూర్తి కమిటీని వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కమిటీల పునర్నిర్మాణం చేస్తున్నామని అన్నారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో జిల్లా మండల గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు గ్రామాల్లో ప్రతి గడపకు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను తీసుకువెళ్లి అవగాహన కల్పించేందుకు ఈ కమిటీలు కృషి చేయాలని అన్నారు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ వెల్లడించారు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వలబోజు వెంకటేశ్వర్లు (మదనతుర్తి) గంజి గోవర్ధన్ (శ్రీరామగిరి) బానోతు భానుచందర్ (ఇస్లావత్ తండా) ప్రధాన కార్యదర్శిగా నీరుటి లక్ష్మీనారాయణ (రాజూలిపేట) కార్యదర్శులుగా జక్కిరెడ్డి రామచంద్రారెడ్డి (రాజుల కొత్తపల్లి) వరిపల్లి పూర్ణచందర్ (నెల్లికుదురు) తుప్పతూరి సతీష్ (మునిగల వీడు) దేశ గాని వెంకన్న గౌడ్ (మేచ రాజు పల్లి) కత్తుల యాకాంతం (రావిరాల) నల మాస తోతాద్రి గౌడ్ (వావిలాల) అధికార ప్రతినిధిగా డోనికెన బిక్షపతి గౌడ్ (శ్రీరామగిరి) సహాయ కార్యదర్శిగా గుగులోతు శ్రీను కోశాధికారిగా ఆవుల బిక్షం (సీతారాపురం) వీరితోపాటు మేచ రాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా వెలిశాల దేవేంద్రావును ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు. సలగు పూర్ణచందర్ వారి పల్లి పూర్ణచందర్ రవి మల్లేష్ మల్లయ్య కష్ణ ఉప్పలయ్య తోపాటు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు ఉన్నారు.

ఏజెన్సీ అభివృద్ధి సీతక్కతోనే సాధ్యం

నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాల అభివద్ధి సీతక్కతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రూప్ సింగ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీల ఐక్యవేదిక సభ అంటూ లంబాడీలను మభ్యపెట్టి ఏజెన్సీ లో ఉన్న బంజారా సోదరి సోదరులను సమావేశం తీసుకువచ్చి బిఆర్ఎస్ పార్టీ అనుబంధంగా లంబాడీల ఆత్మీయ సమ్మేళనం గా మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కకు బంజారా సోదరి సోదరులు బ్రహ్మరథం పలుకుతుండటంతో జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కులాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాజకీయంగా పబ్బం గడుపుతున్నారన్నారు. సీతక్క పోరాటం వలనే పోడు భూములకు కెసిఆర్ హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. పాకాల చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొత్తగూడ గంగారం మండలాలకు సాగునీరు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఇరుప వెంకన్న, గూగులోతు బీమా, వల్లెపు రంజిత్, బోడ ఈర్య, బొల్లు రమేష్, భూపతి నారాయణ, భూర్కి లక్ష్మయ్య, దేశ్య, ధరావత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు పక్కాగా రికార్డు చేయాలి: ఎన్నికల అధికారి, కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు పక్కగా రికార్డు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె శశాంక సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం.సి.సి నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల కోడ్ నియమాలను పాటిస్తూ ప్రచారాల యొక్క అనుమతుల పై రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, ఇంటింటి ప్రచారాలు, బైక్ ర్యాలీలు యొక్క ఖర్చుల వివరాలను ఫీల్డ్ లెవల్ అధికారులతో, విజిలెన్స్ నోడల్ అధికారులతో పక్కాగా రికార్డు చేయించాలని, పోలీసు అధికారులు ద్వారా అనుమతులు ఏమైనా ఉంటే వాటిపై అదేవిధంగా సువిధ ద్వారా ఇచ్చే అనుమతుల యొక్క షెడ్యూల్ వివరాలు నోడల్ అధికారులు సిబ్బందితో ఆధారాలతో ప్రతీ రోజు రికార్డు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, వ్యయ పరిశీలక నోడల్ అధికారి ఖుర్షీద్, సహాయ వ్యయ పరిశీలక అధికారులు రాజశేఖర్ రెడ్డి,నియోజకవర్గ నోడల్ అధికారులు ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గా గెలిపిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-గార్ల

నవంబర్ 30న రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా మరోసారి గెలిపిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు.బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా తనను గెలిపించాలని, కెసిఆర్ ను హ్యాట్రిక్ సియం గా గెలిపించాలని కోరుతూ మండలంలోని బాలాజీ తండా,శేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్న బంజార తండా గ్రామ పంచాయతీలలో గురువారం బ్యాండ్ మేళాలతో జోరుగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందు లు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు నిర్మాణం చేపట్టిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దని చెప్పారు. వద్దులకు,వికలాంగులకు ఆసరా పించన్లు, రైతులకు ఉచిత విద్యుత్, రుణాలు మాఫీ,పంటలకు పెట్టుబడి అందిస్తున్న ఘనత సియం కేసీఆర్ దే అని అన్నారు. రానున్న ఎన్నికలలో దొంగ హామీలతో ఓట్ల కోసం వచ్చే బిజెపి, కాంగ్రెస్ పార్టీ లకు ప్రజలు బుద్ధి చెప్పి, అభివద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న బిఆర్ ఎస్ పార్టీ కి పట్టం కట్టాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సందర్భంగా అయా గ్రామాలలో ప్రజలు ఎమ్మెల్యే హరిప్రియా కు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, అయా పంచాయతీ ల సర్పంచ్ లు రత్నావత్ శంకర్, డి.సక్రు, నూనావత్ జ్యోతి, భూక్య భారతీ,బానోత్ ఉష, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటీసి,శీలం శెట్టి రమేష్,కో-అప్షన్ సభ్యులు ఖదీర్,బిఆర్ మండల నాయకులు పానుగంటి రాధాకష్ణ, బి.మురళీ,ఆర్.లలితమ్మ, పి.వీరారెడ్డి, ఎన్.నరసింహ, బి.లక్ష్మారెడ్డి, మీగడ శ్రీనివాస్,జి.హరి కిషన్,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర



గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవా, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మట్ట సరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ లాలు, ఎస్సై రాజు అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల, ఉప్పెరగూడెం గ్రామాల్లో సర్పంచులు రావుల శ్రీనివాస్ రెడ్డి, దుంపల జమున సమ్మయ్య అధ్యక్షతన మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సలహాలపై ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం, మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే మంచి సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. ప్రామిసరీ నోటు లేకుండా నగదు ఇవ్వరాదని చెప్పారు. రైతులు ఎరువులు విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, తప్పనిసరిగా ఎరువులు, విత్తనాల కొనుగోలుకు సంబంధించిన బిల్లులను తీసుకోవాలని రైతులకు సూచించారు. కేసుల విషయంలో పరస్పర అంగీకారంతో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. తద్వారా సత్వర న్యాయం అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మైలపాక అశోక్, ప్రధాన కార్యదర్శి ధరావత్ నగేష్, న్యాయవాదులు, లింగాల శ్రీను, గణపురం రామకష్ణ, తలారి యాకాంబ్రం, కపావతి, సతీష్, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి: మాజీ మంత్రి పొన్నాల



నవతెలంగాణ-జనగామ

బి ఆర్ ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుకు తాము తీవ్రంగా కృషి చేస్తాననిటీపీసీసీ మాజీ చీఫ్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం మొదటిసారిగా గురువారం జనగామ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా పెంబర్తి కళాతోరణం వద్ద పొన్నాల లక్ష్మయ్య కు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి పెంబర్తి వరకు బైక్ ర్యాలీగా వచ్చి పెంబర్తిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జనగామ పట్టణంలోని తన నివాస గహంలో తమ అనుచరులతో కలిసి ముచ్చటించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం తాము అన్ని విధాల కృషి చేయాలని తమ అనుచరులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఇప్పటినుండి జనగామ నియోజకవర్గంలో విస్తతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. ముచ్చటగా మూడవసారి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కానున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ మరింత అభివద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా వరిపల్లి పూర్ణచందర్ ఎంపిక పై హర్ష వ్యక్తం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రం కు చెందిన వరిపల్లి పూర్ణ చందర్ కు మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తెలిపారు నెల్లికుదురు మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి అభినందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి క్రియాశీలకంగా పనిచేశాడని అన్నారు వాటి అభివద్ధి కోసం నిరంతరం పోరాడుతున్నందున అతనికి మీ పదవిని కట్టబెట్టామన్నారు. తదనంతరం నూతనంగా ఏం పీకా కాబడిన కార్యదర్శి పూర్ణచందర్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చింది పదవి కాదు భాజతాన్ని కార్యకర్తల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు తన నియమకానికి సహకరించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు బలరాంనాయక్ కి డీసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి కి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి నూనవత్ రాధ కి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి కి మాజీ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు కి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ బైరు అశోక్ కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ గారికి మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల మౌనేందర్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ నెల్లికుదురు టౌన్ అధ్యక్షులు రత్నపురం యాకయ్య పులి శ్రీను హెచు మల్లేష్ ఆకుల కొమురయ్య హెచ్ రవి సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా గెస్ట్ హౌస్ రిపేర్ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ- మరిపెడ



మరిపెడ మండల కేంద్రంలోని , ఆర్.అండ్.బి అతిథి గృహం రిపేరు పనులను వేగవంతంగా చేయాలని, అట్లాగే తహశీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక అన్నారు. ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులతో కలిసి ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ముందుగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉన్నత అధికారుల ఏర్పాట్లకు మరిపెడ కేంద్రంలోని ఆర్.అండ్.బి అతిథి గహాన్ని తనిఖీ చేసి పనులను పర్యవేక్షించారు. జరుగుతున్న పనులను పర్యవేక్షించి ప్రహరీ గోడ నిర్మాణం, పెయింటింగ్, విద్యుత్, ఫర్నీచర్, డైనింగ్ హాల్,టైల్స్ తదితర పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసిల్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. ఏర్పాట్లకు అవసరమైన వాటిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు నివేదికలు సమర్పించాలని అన్నారు.కార్యాలయాలలో ఎన్నికల విధులకు నియమించిన సిబ్బందికి మౌలిక వసతులపై ఆరా తీశారు. సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, వ్యయ పరిశీలన సిబ్బంది, స్టాటిక్ సర్వేలేయన్స్ సిబ్బంది, ఫీల్డ్ సర్వేలేయన్స్ బందాలు యొక్క పనితీరును, రికార్డుల స్టోరేజీ విషయాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవరించకుండ వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. కార్యాలయంలోని వరండాలో అవసరమైన వెలుతురు కు గాను విద్యుత్ ను ఏర్పాటు చేయాలని, కుర్చీలను ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని అన్నారు.ఈ తనిఖీ లో తొర్రూరు ఆర్వో నరసింహారావు, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్, ఆర్.అండ్ బి.ఈఈ తానేశ్వర్, తహశీల్దార్ సైదులు, మరిపెడ మునిసిపల్ కమిషనర్ రాజ్ కుమార్, ఎంపీడీవో కేదన్ సింగ్ విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలి రండి

నవతెలంగాణ-గూడూరు

నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఆశీర్వాద మహాసభకు బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు మండలంలోని 39 గ్రామ పంచాయతీల నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు సుమారు 8 వేల మందికి పైగా తరలించేందుకు సన్నహాలు పూర్తి చేసినట్లు తెలిపారు 125 బస్సులు , 100 డీసీఎంలు, వివిధ ప్రైవేటు వాహనాల్లో ప్రజలను తరలించేందుకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అక్రమంగా గుట్ట రాయి తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-గార్ల

అక్రమంగా గుట్ట రాళ్లు తరలిస్తున్న ట్రాక్టరు ను అటవీ శాఖ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది.డి ఆర్ వో రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఐలయ్య కు చెందిన ట్రాక్టర్ మండలంలోని శేరిపురం సమీపంలో ఉన్న గుట్ట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టరాళ్ల తరలిస్తుండగా విధుల నిర్వహణ కు వెళ్తున్న అటవీ శాఖ అధికారులకు చిక్కడంతో ట్రాక్టరు ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ట్రాక్టరు ను పట్టుకున్న వారిలో బయ్యారం ఎఫ్ ఆర్ వో సువర్చల, సిబ్బంది బిక్ష పతి తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు..



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామ శివారు పూసలతండాలో గురువారం గుడుంబా స్థావరాలపై మరిపెడ పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో 3000 లీటర్ల బెల్లం పానకం, 300 ల కేజీ ల నల్ల బెల్లం,50 కేజీ ల పట్టిక, 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ మరిపెడ సిఐ ఎల్ రాజు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా, గంజాయి, మత్తు పదార్థాలపై ప్రభుత్వం నిషేధించిందని దానిపట్ల నిర్లక్ష్యం చేసిన చిట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్పాహార పథకం ప్రారంభం



నవతెలంగాణ -ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" ను స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.రూపా రాణి ప్రారంభించారు. అల్పాహారంలో భాగంగా విద్యార్థులకు ఉప్మా, చెట్నీ అందించడం జరిగింది. ప్రతి విద్యార్థి రోజు పాఠశాలకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, ఏ. యాకయ్య, యాదగిరి ,ప్రవీణ్ కుమార్, సమ్మిరెడ్డి ,యాకయ్య, కుమారస్వామి, దేవేందర్ ,శిరీష కిషన్, నారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తక్షణమే ప్రారంభించాలి...

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని దోర్నకల్ మండలం చిలుకొడు మోడల్ స్కూల్ దాంతోపాటు అనంతారం మోడల్ స్కూల్ బాలికల వసతి గహం తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిలోతు సాయికుమార్ డిమాండ్ చేశారు గురువారం మహబూబాబాద్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కు జి సి డి ఓ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడారు. గతంలో ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన జిల్లా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు... హాస్టల్ తెరవకపోవడంతో బాలికలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. హాస్టల్ తెలవకపోవడంతో ప్రతిరోజు విద్యార్థినులు రోడ్లపై దాదాపు రెండు నుండి 3 కిలోమీటర్ల పాటు నడుచుకుంటూ వెళ్తున్నారని తద్వారా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి హాస్టల్ తక్షణమే ప్రారంభించాలని లేనియెడల భారీ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్,సింహాద్రి,రాజేష్ పాల్గొన్నారు.



ఆరూరిని అధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి కోరారు. గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ డివిజన్ కోనాపురంలో సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో భాగంగా ఇప్పటివరకు అమలైన ప్రభుత్వ సంక్షేమపథకాలు, భవిష్యత్తులో ప్రవేశ పెట్టబోయే పథకాలు ఓటర్లకు వివరించి, కారు గుర్తుపై ఓటు వేసి ఆరూరి రమేష్‌ని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, అలకుంట సుధాకర్, చెరిపల్లి అజయ్, ఎలికట్టే అజయ్, ఏలికట్టే నిశాంత్, ఏలికట్టే ఎల్లయ్య, గాదరి సురేష్, ఏలికట్టే మున్నా పాల్గొన్నారు.

అన్నిబంధాల కన్నా స్నేహబంధం గొప్పది



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రమేష్ గత కొద్ది రోజులుగా బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పదవ తరగతి పాఠశాల మిత్రులు పరామర్శించి రూ. 26,500 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా స్నేహబంధం గొప్పదని మిత్రుని కుటుంబ సభ్యులకు ధైర్యం నింపి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ, మండల మల్లయ్య, నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, ఒంటరి రాములు ,మజ్జిగ కుమారస్వామి, మొగులాజి ఈశ్వర్ ,ధూపట్టి రమేష్, రాజన్న, ప్రభాకర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిలబడే నాయకుడు కేసీఆర్

- ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావాలి
- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్





నవతెలంగాణ-వర్ధన్నపేట

రైతుల పక్షపాతి రైతు పక్షాన నిలబడే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రభుత్వం చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్‌ఎస్‌జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎ మ్మెల్యే ఆరూరి రమేష్‌లు అన్నారు.గురువారం ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలోని భట్టుపల్లిలో నేడు శుక్రవారం నిర్వహించబోయే భారీ బహిరంగసభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా సభాఏర్పాట్లను ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ లక్ష మందితో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్నారని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అభివద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది సీఎం కేసీఆర్‌ది అని అన్నారు. అభివృద్ధి ప్రదాత ఈ కార్యక్రమానికి రానున్నారని అత్యధిక సంఖ్యలో ప్రజలు, లబ్దిదారులు పాల్గొననున్నారని ఇందుకోసం యువతి యువకులు,పార్టీ నాయకులు వస్తున్నారని అన్నారు. సభస్థలంలో రెండు దిక్కుల పార్కింగ్ ప్రదేశాలను,హెలి ప్యాడ్ ను ఏర్పాటు చేసినందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఎక్కడ అవాంతరాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 10 ఏళ్లలో ఎంతగానో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, భారీ మెజారిటీ ఇచ్చినటువంటి కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయని నిత్యం ప్రజల్లో ఉండేటువంటి నాయకుడినే ప్రజలు నమ్ముతారన్నారు. కరోనా కష్ట కాలంలో వరదల సమయంలో అన్ని రకాలుగా ప్రజలను ఆదుకున్నటువంటి నన్ను మరోమారు ప్రజలు ఆశీర్వదిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న,డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, లలితా యాదవ్, మర్రి యాదవరెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులకు శిక్షణ



నవతెలంగాణ-పర్వతగిరి

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి ఆధ్వర్యంలో గురువారం మాస్టర్ ట్రైనర్ కృష్ణమూర్తి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం లో భాగంగా సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ హారతి, ఆర్ఐ మంద భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి, సంగెం, ఎల్గూర్‌స్టేషన్, తిమ్మాపూర్, షాపూర్, రాంచంద్రాపురం గ్రామాల్లో ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మూడోసారి లక్ష మెజార్టీతో ధర్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి, బుక్క మల్లయ్య కిషోర్, గోవర్ధన్, జక్క మల్లయ్య, దోనికెల మల్లయ్య, వీరాచారి, మన్సూర్ అలీ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు ఆమోదకరంగా ఉందని నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మండలంలోని కొడ్తిమాటు తండా గ్రామానికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగావారికి దొంతిమాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్, ఎల్ది శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ రోగులకు డాక్టర్ రెడ్డీస్ ఈ-కామర్స్ వెబ్ సైట్

నవతెలంగాణ - వరంగల్: డాక్టర్ రెడ్డీస్ లేబొ రేటరీస్ డైరెక్ట్-టు-కన్జ్యూమర్ (డీటుసీ) ఈ-కామర్స్ వెబ్సై ట్ను ప్రారంభించింది. మధుమేహ రోగుల కోసం అనుబంధ కంపెనీ స్వాస్ వెల్నెస్ లిమిటెడ్ 'www.celevidawell- ness.com' పేరుతో డీసీ వెబ్ సైట్ ను ప్రారంభించిందని కంపెనీ వెల్లడించింది. టైప్ 2 మధుమేహ రోగులకు వన్- స్టాప్ సొల్యూషన్గా ఇది పని చేస్తుంది. ఈ వెబ్సైట్లో మధుమేహ రోగులకు అవసరమైన సెలివిడా శ్రేణి ఉత్పత్తులతో పాటు థర్డ్ పార్టీకి చెందిన బ్రాండ్లు కూడా లభిస్తాయి. అన్ని విధాల పరీక్షించిన తర్వాతే ఈ వెబ్సైట్లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేసినట్లు డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంవీ రమణ తెలిపారు. వెబ్సైట్లో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 18 వేల పిన్ కోడ్ ప్రాంతాల్లో ఉత్ప త్తులను డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. వెబ్సైట్ ద్వారా టైప్ 2, ప్రీ డయాబిటిక్ రోగులకు భోజనం, పర్సనలైజ్డ్ డైటరీ, హెల్త్ ఇన్ఫర్మేషన్ మొదలైన సేవలను కూడా అంది స్తారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జావిద్

నవతెలంగాణ-గీసుగొండ

మండలకేంద్రానికి చెందిన ఎండీ.జావిధ్ పాషను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆర్డర్ కాపీ ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షు డు శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా జావి ద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఇన గాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల యూత్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్, జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, చాడ కొమురారెడ్డి, మండల నాయకులు కూరమేష్ తదతరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన దసరా కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు దూపం సంపత్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఇటీవల చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని విధాల సహకరించిన ఎమ్మెల్యే నరేందర్‌ను ఉత్సవ సమితి సభ్యులు కలిసి కతజ్ఞతలు తెలియజేసి, బోకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు బయ్య స్వామి, బాంబుల కుమార్, గోరంటాల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజు, రామ యాదగిరి, గణిపాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చల్లా గెలుపే ప్రతి కార్యకర్త ధ్యేయం

నవతెలంగాణ-గీసుగొండ



చల్లా ధర్మారెడ్డి గెలు పుకోసం కార్య కర్తలందరు సమిష్టిగా పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్య క్షులు వీరగొని రాజు కు మార్ ప్రజలకు పిలు పునిచ్చారు. మండలంలో ని ఎలుకుర్తి, ఆరేపల్లి, మనుగొండ, చంద్రయ్యపల్లి, గీసుగొండ, రాంపురం, కోనాయమాకుల తది తర గ్రామాలలో బారాస పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు అందరు సమిష్టిగా వుండి ధర్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీస్ ధర్మరావు, మండల అధ్యక్షుడు వీర గొ ని రాజుకుమార్, చల్లా వేనుగోపాల్, రడం భరత్, పుండ్రు జైపాల్ రెడ్డి,డోలే చిన్ని, అంకతి నాగేశ్వరావు,గొనె మల్లారెడ్డి,బోడకుంట్ల ప్రకాష్, జక్కు మురళి,ముంత రాజయ్య, మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీ కాంత్, రాజేందర్, రాజకుమార్, ప్రభాకర్, చంటి పాల్గొన్నారు.

కేఆర్.నాగరాజు క్షమాపణ చెప్పాలి : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు కె.ఆర్ నాగరాజు బేషరతుగా క్షమాపణ చెప్పి తన మాటలు వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్‌మాదిగ డిమాండ్ చేశారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో మాసాని గోపాల్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాద్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కొరకై మాదిగల విశ్వరూప సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాజన నేత మందకృష్ణ మాదిగ ప్రసంగించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు మంత్రివర్గస్థానంలో అవకాశం లభించలేదని గుర్తు చేస్తూ ఏపార్టీ నాయకులైనా మాదిగ బిడ్డలను జాతి మొత్తం ఏకమై గెలిపించుకోవాల్సిన బాధ్యత మనకు ఉన్నదని చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్.నాగరాజు తన అహంకారంతో మందకృష్ణమాదిగ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయాడు అని అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని మండిపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నికల్లో పోటీ చేస్తే ఓడించిన సమాజం ఈ సమాజం అన్నారు. మీరు మాట్లాడే మాటలు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేదల వర్గాల ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని గుర్తుచేస్తూ తక్షణమే మందకృష్ణ మాదిగకి క్షమాపణ చెప్పి తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వర్ధన్నపేట మండల ఇంచార్జి గోలి సుధాకర్ మాదిగ, మాదిగ యువసేన మాజీ జిల్లా అధ్యక్షులు చాతల్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి రాజు మాదిగ,తాళ్ల రమేష్ మాదిగ, ఇనుముల పూర్ణయ్య మాదిగ, సీనియర్ నాయకులు బిర్రు గోపాల్ మాదిగ, పర్వతగిరి మండల ఇంచార్జి జిల్లా ధర్మయ్య మాదిగ తదితరులు పాల్గోన్నారు.

అభివృద్ధిని విస్మరించి నేతల అడ్డగోలు దోపిడీ



నవతెలంగాణ-గీసుగొండ

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, తన ఎమ్మెల్యేలు అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని దోచుకొని కోట్లు సంపాదించుకున్నారు అని మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు మొలుగురి బిక్షపతి మండి పడ్డారు. మండలంలోని మరియపురం గ్రామ పరిధిలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో బిజెపి మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్ అధ్యక్షతణ బిజెపి మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పరకాల మాజి ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్, డాక్టర్ పెసరు విజయ్‌చందర్, డాక్టర్ పగడాల కాళీప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిందే నీళ్ల, నిధులు, నియామకాలు అనే నినాదంతోనే కానీ వాడ వాడకు ఓ బెల్టు షాపులైతే వచ్చాయని, యువతకు ఉద్యోగాలు లేక మానసిక ఆందోళనకు గురై తాగుడుకు బానిస అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న, కౌన్సిలర్ జయంత్ లాల్,పరకాల బిజెపి కన్వీనర్ ముల్క ప్రసాద్, రాజిరెడ్డి వెంకన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది వర్ధన్నపేట పట్టణానికి చెందిన మాజీ వార్డుసభ్యులు బీఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆపార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో విశ్రాంత ఐపిఎస్‌అధికారి కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తెలియపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఫిరంగిగడ్డలో మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు ఎద్దు సత్యనారాయణ, పోశాలవెంకన్న, అక్బర్, గుంటి కుమారస్వామి, చిదురాల కుమారస్వామి, మహ్మద్ అఫ్సర్, మైస సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి రెడ్లవాడ బీఆర్ఎస్ నేతలు

నెక్కొండ : మండలం రెడ్లవాడ కు చెందిన మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, రెడ్లవాడ గ్రామ అధ్యక్షుడు గడుదాసు వేణుగోపాల్, గ్రామ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రయ్యా, సీనియర్ నాయకులు పోలేపల్లి నారాయణ, అడ్వకేట్ చాగంటి సూరయ్య,మాజీ ఎంపిటిసి గొలుసు రమేష్, గుండెబోయిన దేవేందర్, ఈదల యాకయ్య, భూక్యా లక్పతి, నాలాబాల శ్రీపాలు, ఉప్పుల మల్లేష్ తోపాటు 60 కుటుంబాలు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో గురువారం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, లావుడ్యా తీరుమల్,బండి శివకుమార్, బోడ శ్రీకాంత్‌నాయక్, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికష్ణ, దూదిమెట్ల కొమరయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, రెడ్లవాడ ఎంపీటీసీ మాలోత్ రవి, గొట్లకొండ ఎంపిటిసి సరోజా శంకర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, మండల ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ నైజాం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, బొల్లబోయిన సురేష్, రెడ్ల వాడ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బీచు నాయక్, రావుల రాజు,రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆటంకం కలిగిస్తే ఖబడ్దార్

నవతెలంగాణ-నెక్కొండ

ప్రజా సంక్షేమం కై ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు కాంగ్రెస్ నాయకులు అడ్డు తగిలితే ఖబర్దార్, రాబోయేది 100 శాతం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు. గురువారం నెక్కొండ విలేకరుల సమావేశంలో సూరయ్య మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి, దళిత బంధు, షాదీ ముబారక్ పథకాలను ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, జెడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, చల్లా చెన్నకేశవరెడ్డి, గాదె భద్రయ్య, ధోనికేనా సారంగపాణి,దాసరి శ్రీనివాస్, బక్కి కుమారస్వామి, మాతంగి రాజు, కొయ్యడ వెంకన్న, చెరుకు లెనిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా సదయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం వరంగల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన గజ్జల నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఓ బి సి జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతిలు ప్రకటన విడుదల చేశారు. గురువారం హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గజ్జల సదయ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతు పార్టీ అభివద్ధి కోసం కష్ట పడిన వారికి పదవులను పార్టీ గుర్తించి ఇస్తుందన్నారు. అనంతరం గజ్జల సదయ్య మాట్లాడుతూ నా నియామకాన్ని సహకరించిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వరంగల్ జిల్లా చైర్మన్ ఒర్స్ తిరుపతిలకు కతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం తో పదవి ఇచ్చినారు కనుక మరింత పార్టీ కోసం కష్టపడి పని చేస్తాను అన్నారు. నాకు పదవి వచ్చిన శుభ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షడు నరు కుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి. కట్రియా ల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తీగల రాజు కుమార్ గౌడ్, వార్డ్ మెంబర్ మాటురి మహేందర్ గౌడ్, నిండ్ల వెంకన్న లకు కతజ్ఞతలు తెలిపారు.

గూడెప్పాడ్ చెక్ పోస్ట్ పరిశీలించిన సీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ రహదారిపై ఉన్న గూడెప్పాడ్ సెంటర్లోని చెక్ పోస్టును పరిశీలించిన సీపీ పోలీసులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. చెక్ పోస్ట్ వద్ద అప్ర మత్తంగా ఉంటూ వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.వీరితో పాటు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

క్రికెట్ లీగ్ విజేతలకు బహుమతులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో విజయదశమి సందర్భంగా యువసేన యూత్ ఆధ్వర్యంలో విలేజ్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గెలిచిన జట్లకి గురువారం బహుమతులు అందజేశారు. ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ట్రెజరర్ సుదర్శన్ ప్రథమ, సర్పంచ్ గటిక సుష్మ మహేష్ ద్వితీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధర్మోజు దేవేందర్, ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాట్రోజు రాజు, తాశంశెట్టి రఘు, యువసేన యూత్ అధ్యక్షులు దబ్బెట కరుణాకర్,దబ్బెట అనిల్, విజయ్, రాజులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం



నవతెలంగాణ-చెన్నారావుపేట

దళితుల అభివద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని టీడీఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి దెబ్బెట శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముగ్దుంపురంలో మండల ఎన్నికల ఇన్చార్జి రాయిడి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ దళిత ఫెడరేషన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణలో దళిత సమాజానికి సముచిత స్థానాన్ని, రాజకీయ ప్రాతినిధ్యం, కల్పిస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని దళిత సమాజం బలపరుస్తుందన్నారు. తెలంగాణ దళిత ఫెడరేషన్ బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తూ దళిత సమాజాన్ని ఐక్యం చేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం పూర్తిస్థాయిలో కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత ఫెడరేషన్ మండలఇన్చార్జ్, మేకల సదయ్య, సుంకరి సాంబయ్య, సయ్యద్ బషీర్ , కొయ్యాల భాస్కర్, చెరుపల్లి రాజు, సుంకర్‌సురేష్, సుంకర రాము, సుంకర్ రాజు, సుంకర సాంబయ్య, సుంకర శీను, సుంకర్ చిరంజీవి, మామిడాల మొగిలి, జన్ను రవి గ్రామ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఆరూరి గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని మండలంలోని ఇల్లంద గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఉభయ ఆలయాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమార స్వామి హాజరై మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఆరూరి.రమేష్ ని ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపాలన్నారు. ఆరూరి గెలుపు కోసం ప్రతి కార్య కర్త సైనికుడు వలె పని చేయాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద సర్పంచ్ సుంకర సాంబయ్య, ఎంపీటీసీలు శ్రీనివాసులు, పిట్టల జ్యోతి రమేష్, అంబటి ఏళ్ల స్వామీ, దేవస్థానం చైర్మన్ ఏరుగొండ. వేణుగోపాలరావు గ్రంథాల చైర్మన్ కోదాటి.అరవిందు, ఉపసర్పంచ్ మడ్డీ రాజ్‌కుమార్, వార్డు సభ్యులు, మార్కెట్ డైరెక్టర్ బొచ్చు జ్యోతి యాదగిరి, ఆత్మ డైరెక్టర్లు,రైతు కన్వీనర్, బూతు ఇంచర్జిలు,100 ఓట్లు ఇంఛార్జిలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ పోలీసు స్టేషన్ పరిధి చింతగట్టు క్రాస్ భీమారం శివారు ఇండ్లు నిర్మిస్తున్న నిర్మానుష్య ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మతి చెందినట్లు స్థానికులు సమాచారం అందించారు. 100 డయల్ సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని గుర్తు తెలియని వ్యక్తి మతదేహానికి పంచనామా నిర్వహించి ఎంజీఎం మార్చురీకి తరలించినట్లు ఇన్ స్పెక్టర్ ముసుకు అబ్బయ్య తెలిపారు. చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు తెలియడం లేనందున ఎవరైనా తెలిసిన వాళ్ళు ఉంటే కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించి సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు. ఇతర వివరాలకు కేయూ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సెల్ నెంబర్ 8712685115, ఎస్సై 8712685089 కేయూ పోలీసు స్టేషన్ నెంబర్ 8712685004లలో సంప్రదించాలని కోరారు.

ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాన్ని చైర్మన్ డాక్టర్ విజయ చందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో ఉచితమేగా ఆరోగ్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. 200కు మందికి పైగా బాధితులు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. వారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ పు ల్లూరు వేణుగోపాల్, డాక్టర్ కిషన్‌రావు, మదన్మోహన్, దామర సర్పంచ్ శ్రీరామ్‌రెడ్డి, గంగిడి బుచ్చిరెడ్డి, జంగిలి నాగరాజు తదితరలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, కోట్లాది రూపాయలతో అభివద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు నవంబర్ 30 న జరగనున్న ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. మం డలంలోని నరసింహులపల్లి, సూరంపేట, తహరాపూర్, గోవిందాపూర్, పెద్దకోడపాక, జోగంపల్లి, వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యానాయక్‌తండా, సాధోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి గ్రామాలలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించగా, రైతులకు మూడు గంటల కరెంటు ఇవ్వడంతో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల పట్ల వ్యతిరేకించే పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన బీమా ప్రతి ఒక్కరికి ధీమాగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో రెండుగ్రూపులు లేవని, రెండు వర్గాలు కలగలుపుని సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు



న్నామని, ప్రజలు ఆశీర్వదించి మరొకసారి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, చలివాగు ప్రాజెక్టు మాజీ చైర్మన్ ఇమ్మడిశెట్టి సదానందం, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపిటిసి వావిలాల వేణుగోపాల ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-శాయంపేట



సీఎం కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజక వర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డిటిరెడ్డి, సాదోనిపల్లి మాజీ సర్పంచ్ లావుడియా వెంకటేష్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన 200 మంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జీఎస్ఆర్ సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించా రు. అనంతరం శాయంపేట నుండిహుస్సేన్పల్లి వరకు చేపట్టిన బైక్ ర్యాలీని జీఎస్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ డిక్లరేషన్ చేసిన ఆరు గ్యారెం టీ పథకాలను అధికారం చేపట్టిన 100 రోజు ల్లోపే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, చిందం రవి, మార పల్లి రవీందర్, కృష్ణమూర్తి, కుమారస్వామి, రఫీ, మార్కండేయ, రాజేందర్, కట్టయ్య, రాజు, రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వలిహైదర్ పాల్గొన్నారు.

కుట్రపూరిత పార్టీలను తరిమికొట్టాలి

నవతెలంగాణ-పరకాల



కుట్రపూరిత పార్టీలైన కాంగ్రెస్, బిజెపి లను నియోజకవర్గ ప్రజలే తరిమికొడతారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న సీఎం కేసీఆర్ పై కుట్రలు పన్నుతూ లేనిపోని మాయమాటలతో ప్రజలను మభ్యపెడు తూ కుట్రలు పన్నే విధంగా కాంగ్రెస్ , బిజెపి పార్టీలు ప్రజలను ద్రోహం చేసేలా తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుబంధును నవంబర్లో ఇచ్చేవిధంగా ప్రణాళికలు ప్రభుత్వం చేస్తుంటే ఎలాగైనా రైతుబం ధును ఆపాలని ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడం రైతులను మోసం చేయడానికి కాదా అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జైపాల్‌రెడ్డి, నాయకులు సోద రామకృష్ణ, సారంగపాణి, నిప్పని సత్యనారాయణ, మడికొం డ శీను, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమారంలో కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం గోపాలపూర్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. కేయూ సీఐ అబ్బయ్య ఆధ్వర్యంలో భీమారం నుంచి గోపాలపూర్ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో భాగంగా శాంతి భద్రతల దృష్ట్యా సీపీ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో మార్చ్ ఫాస్ట్ నిర్వహిం చారు. అర్హత కల్గిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్, రాజు, రైటర్ రాజ్కుమార్, సిబ్బం ది, హెూంగార్డు కుమార్, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ఖానాపురంలో....

మండలంలోని అశోక్ నగర్ లో దుగ్గొండి సీఐ పి.కిషన్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడ వలు జరుగకుండా కవాతు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కవాతులో ఖానాపురం ఎస్సై బొంగు మాధవ్ గౌడ్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

జంగా రాఘవరెడ్డికి టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్రంలో జరగనున్న అసంబ్లీ ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ డీసీసీబీ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డికి టికెట్ ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు కాజిపేట లోని శ్వేతర్కా గణపతి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ జంగా రాఘవ రెడ్డి కి కాంగ్రెస్‌పార్టీ వరంగల్ పశ్చిమ టికెట్ ఇవ్వాలి కోరడం జరుగుతుందన్నారు. టికెట్ కేటాయించానీ పక్షంలో నాయకులు జంగా తీసుకునే నిర్ణయానికి తమందరం కట్టు బడి ఉంటామని, అభిమానులు కార్యకర్తలు తీసుకునే నిర్ణయనికి కట్టుబడి రాఘవరెడ్డి వెంటే నడుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం జిల్లాలో, పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాలని, టికెట్ కేటాయిస్తే బారీ మెజరితో గెలిపించుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజశ్రీ రజాలి, నాయకులు కట్ల శ్రీను, రేపల్లె రంగనాథ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో, ఎల్కతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలోని 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీమంత్రి పెద్దిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాల కార్మిక నిర్మూలన కొరకై ప్రతి ఒక్కరు పాటుపడాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామాల్లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలకై ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం, బిసిఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మారి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో గురువారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కో-ఆర్డినేటర్ కుమారస్వామి, పియు మేనేజర్ ప్రియంకరెడ్డి, అక్కల రమేష్, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

సఖీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

సఖివన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కేస్ వర్కర్‌లు వినీల, హరిత అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం సఖికేంద్రంపై మహిళ లకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహించబడుతున్నదని, విడిపోయే భార్యాభర్తలను కౌన్సిలింగ్ ద్వారా ఒకటిగా కలపడం, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్ల వద్దని అకారణంగా గర్భవిచ్చితి చేపించాలని వేధింపులకు గురి చేయడం, ఇతర వేధింపుల పట్ల మానసికంగా కంగి పోయే మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించడం కోసం సఖి వన్ స్టాప్ కేంద్రం కృషి చేస్తున్నదని అన్నారు. సమస్యలపై సహాయం కోసం సఖి కేంద్రంకు వచ్చిన మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, పోలీస్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి సఖికేంద్రం ద్వారా అందించ బడుతున్నదని తెలియ చేశారు. ఇట్టి అవకాశన్ని సమస్యలు గల మహిళలు, బాలికలు ఉపయోగించుకోవాలని, అందుకోసం ఫోన్ నెంబర్స్ 0870-2452112, టోల్‌ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో ఆమంచి కృష్ణమూర్తి, ఏపీవో కీర్తి అనిత, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బలగాల కవాతు

నవతెలంగాణ-సంగెం



శాసనసభ ఎన్నికల దష్ట్యా మండలంలోని సంగెం, కుంటపల్లి, కాట్రపల్లి, గవిచర్ల గ్రామాల్లో సంగెం పోలీసుల ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో కలిసి గురువారం కవాతు నిర్వహించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘట నలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల లో భాగంగా కవాతు నిర్వహించామని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యే క దృష్టితో కేంద్రబలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని పర్వతగిరి సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు భరత్, ఏఎస్సైలు జయపాల్‌రావు, సీతారాములు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేరా మీట్టి మేరీ దేశ్ లో మట్టి సేకరణ

నవతెలంగాణ-శాయంపేట



నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో చేపడుతున్న మేరీ మీట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో చేపడుతున్న అమత్ కళాష్ యాత్రలో భాగంగా శాయంపేట, పరకాల మండలాల్లోని మట్టిని గురువారం సేకరించారు. నెహ్రూ యువకేంద్ర ఆర్గనైజర్ లకావత సునీల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఢిల్లీలో నిర్మించనున్న అమరవీరుల స్తూపం నిర్మాణంలో ఈ మట్టిని వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్, కోలాట కళాకారుల సంఘం మండల అధ్యక్షులు కొయ్యడ చంద్రయ్య, కార్యదర్శి తరాల సమ్మక్క, యూత్ సంఘాలు పాల్గొన్నారు.

దోపిడీ విధానాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

నవతెలంగాణ-మట్టెవాడ

అమలు చేయని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని మోసం చేయడానికి పాలక పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేస్తూ మోసపూరిత హామీలపై ప్రజల్లో విస్తత ప్రచారం నిర్వహించి చైతన్య పరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) నగర ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఎగ్గేని మల్లిఖార్జున్ అధ్యక్షతన స్థానిక వరంగల్ ఓంకార్ భవన్ గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉచిత సంక్షేమ పథకాల పేరు చెప్పి ఓట్లు సీట్లు అధికారం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇదే అభివద్ధి అంటూ చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోని పాలకులు వివిధ రకాల పన్నుల పేరు మీద ప్రజలపై భారాలు మాత్రం వేస్తున్నారని రాష్ట్రం అప్పులకుప్పగా మారి నిరుద్యోగం పేదరికం విలయ తాండవం చేస్తున్న సెంటిమెంట్ పేరుతో ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బ కొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అసలు స్వరూపాన్ని ప్రజల్లో బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ విశ్వాసంతోప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సామాజిక న్యాయమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తున్న బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థి సుంచు జగదీశ్వర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారానికి పూనుకోవాలని కోరారు.



ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, నగర కార్యదర్శి అభ్యర్థి సుంచు జగదీశ్వర్, బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, నగర నాయకులు పరిమళ, గోవర్ధన్, రాజు ,రాయినేని ఐలయ్య, నలివెల రవిలతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లాకు ఆరె కుటుంబాల మద్దతు

నవతెలంగాణ-ఆత్మకూర్



పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలందరికీ పుష్కలంగా పథకాలు అందించారని అందుకే మా మద్దతు మీకే ఇస్తున్నామని నీరుకుళ్ల గ్రామానికి చెందిన పలువురు ఆరె కుటుంబ సభ్యులు మద్దతు తెలిపారు. గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే ధర్మారెడ్డి నివాసంలో ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన ఆరే కుటుంబ సభ్యులు సర్పంచ్ అర్షం బలరాం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆరె కులస్తులు ఎమ్మెల్యేను కమ్యూనిటీ హాలు, రోడ్లు, పోచమ్మ దేవాలయానికి స్లాపు మాకు మంజూరు చేయాలని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించిన ధర్మారెడ్డి మీరు అడిగినవన్నీ చేస్తానని భరోసానిచ్చారు. ఆనందముతో సంపూర్ణ మద్దతు ఆరె కులస్తులు ఇచ్చారు. పుష్కలంగా పథకాలు అందించిన మిమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆరె కులస్తులు అన్నారు. ఇప్పటికే నీరుకుళ్ల గ్రామం ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని మీరుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే ప్రజలు ఓట్లవర్షం కురిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలరాం, బిఆర్ఎస్ నేతలు అర్షం మధుకర్,రాజేందర్, కాకాని శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షులు సాంబమూర్తి, వంగటి వేణు,ఆరెకులస్థులు వాసరి సాంబరావు,లొల్లాటి రాజు,సురావు శ్రీనివాస్,నర్సింగ రావు,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాటలు నమ్మితే మోసపోతాం : కాళీప్రసాద్

నవతెలంగాణ-ఆత్మకూర్

నయవంచకులు ప్రజా ప్రతినిధులు అవుతారమెత్తి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నా బిఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి మోసపోతే మళ్లీ ఐదేళ్ల గోసపడుతామని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గత ఎన్నికల్లో ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని అన్నారు. హామీలు ఇవ్వడం మోసం చేయడంలో టిఆర్ఎస్ నేతలను మించిన మోసగాళ్లు దేశంలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతో నాసిరకం పనులు చేసి భారీగా బిల్లులు స్వాహ చేసిన ఘనత టిఆర్ఎస్ నేతలకే దక్కుతుందన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి ఇస్తామని ఓట్లు వేయించుకొని మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. అప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి ఇప్పుడు కొత్తగా మళ్ళీ హామీలు ఇస్తే ప్రజలు ఎట్లా నమ్ముతారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆస్తులు గుట్టల్లాగా ఎట్లా పెరుగుతున్నాయని అవన్నీ ప్రజాధనమైన అన్నారు. పరకాల నియోజకవర్గం ప్రజలు అవకాశం ఇస్తే అభివద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను అన్నారు. ప్రజా వేదికపై టిఆర్ఎస్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, మాడిశెట్టి రవీందర్, జిల్లా నాయకులు కన్వీనర్ శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచి గుల్లపల్లి వెంకన్న, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బయ్య పైడి కళ్యాణ్, పూజారి సత్యనారాయణ, భయ్యా మాలగం, వెల్దే అయోధ్య, తోట మల్లేశం, ముత్యాల వీరస్వామి గౌడ్, భయ్య బిక్షపతి, కుక్కల సదయ్య, తోట రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో మండలంలోని మంగళవా రిపేట సబ్ స్టేషన్ దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపారు. చెక్ పోస్ట్ 24 గంటలు అధికారుల పర్యవేక్షణలో ఉండి, విస్తత స్థాయిలో వాహనాలు తనిఖీ చేస్తారని అన్నారు. ఆధారం లేని డబ్బులు, మద్యం, ఎన్నికల తాయిలాలు వాహనాలలో రవాణా చేస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, నర్సంపేట ఏసిపి తిరుమల్, దుగ్గొండి సీఐ కిషన్, తదితర పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దహనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దహనమైన ఘటన గురువారం ఎల్బీనగర్‌లోని మోమిన్ పురాలో చోటుచేసుకుంది. మోమిన్ పుర జెండాల గల్లీకి చెందిన బూర అపర్ణ ఇల్లు గురువారం ఉదయం షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దహనమైంది. విషయం తెలుసుకున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని షార్ట్ సర్క్యూట్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని హామీ హామీ ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఎండి పూర?న్, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి గంజాయి రవాణా చేస్తుండగా గురువారం ఇంతేజర్ గంజ్ పోలీసులు పట్టుకొని అతని నుండి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఇంతేజర్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఏసీబీ బోనాల కిషన్ వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడ జిల్లా రేగిడి గ్రామానికి చెందిన గౌరాటి పలక (24) అనే వ్యక్తి వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానస్పదంగా తిరగడంతో ఆర్ పి ఎఫ్ పోలీసులు ఇంతేజర్ గంజ్ పోలీసులకు సమాచారం అందించారు. ఇంతేజ గంజ్ సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్సై కొమురెల్లి తన సిబ్బంది, డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకొని ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేపట్టారు. అదే సమయంలో గౌరాటి పలక పోలీసులను చూసితన వద్ద ఉన్న బ్యాగులతో అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. వెంటనే పోలీసులు అతనిని వెంబడించి పట్టుకొని అతని వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 5ప్యాకెట్లలో ఉన్న రూ.5,50,000 విలువగల 22 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు. కాగా నిందితుడిని గంజాయితో పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాస్,ఎస్ఐ కొమురెల్లి సిబ్బంది శివకష్ణ, కమురుద్దీన్, రాజు, ఆర్పీఎఫ్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ భారి, ఏసీపీ బోనాల కిషన్ అభినందించారు.

గౌడ కులస్తులను మోసం చేసిన బీఆర్ఎస్

నవతెలంగాణ-ఆత్మకూర్

రెండు పర్యాయాలు గౌడుల ఓట్లతో అందలమెక్కిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మోసం చేశారని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఎం రంజిత్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గౌడ సంఘం జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మధుకర్ గౌడ్, అరవింద్ కుమార్ గౌడ్, కొమురయ్య గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. గత రెండు పర్యాయాలు గీతా కార్మికుల కుటుంబాలకు గౌడ కార్పొరేషన్ ద్వారా వడ్డీ లేని రుణాలను, ద్విచక్ర వాహనాలను, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇచ్చి అందులో గిరిక తాళ్ల పెంచుతామన్న హామీని తుంగలో తొక్కారన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు వస్తాయి

నవతెలంగాణ-ఆత్మకూర్

పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పనిచేసే వారికి గుర్తింపుతో పాటు పదవులు వస్తాయని మండల రైతు కోఆర్డినేటర్ ఎన్మతాళ్ళ రవీందర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపురం గ్రామంలో సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాటాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్, బొల్లోజు కుమారస్వామి, సుమన్, జిల్లా నాయకులు రాజు,రజినీకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన అల్పాహారం

నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే పథకం పైలెట్ ప్రాజెక్టుగా ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభించడంలో భాగంగా వేలేరు మండలంలో ఎంపిక చేసిన మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ వేలేరు పాఠశాలలో అల్పాహార పథకం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజన్న, ఎస్ఎంసి చైర్మన్ గుండు సాంబరాజులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లీలాబాయి ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి మొగిలిచర్ల శ్రీనివాస్, విద్యార్థులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.